# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 04-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:87 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### జగన్ 2.0 వెర్షన్ మొదలైంది

మాజీ సీఎం జగన్ తీరుపై, ఆయన తెనాలి పర్యటనపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక శక్తులకు, దోపిడీ దొంగలకు, గంజాయి ముఠాలకు జగన్ మద్దతు ఇస్తున్నారనేలా ఆయన ప్రవర్తన ఉందని ఆరోపించారు.

### కిడ్నీలో రాళ్ల గురించి కొన్ని నిజాలు

మన శరీరంలో కొన్ని రకాల వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అటువంటి వాటిలో యూరిక్ యాసిడ్ రాళ్లు కూడా ఒకటి. ఇవి మూత్రపిండాల్లో ఏర్పడే ఒక రకమైన కిడ్నీ స్టోన్స్. మూత్రంలో యూరిక్ యాసిడ్ పరిమాణం అధికమైనప్పుడు, అది స్ఫటికాలుగా మారి మూత్రపిండాల్లో పేరుకుపోతుంది. ఈ స్ఫటికాలు గట్టిపడి రాళ్లుగా రూపాంతరం చెందుతాయి.

## దేశంలో 4 వేలు దాటిన కరోనా కేసులు..

- 24 గంటల వ్యవధిలో ఐదుగురి మృతి
- దేశవ్యాప్తంగా 4,026 దాటిన యాక్టివ్ కోవిడ్ కేసులు
- కేరళలో అత్యధికంగా 1416 యాక్టివ్ కేసులు నమోదు
- పెరుగుతున్న మరణాలు




## త్వరలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు

- ఇరు దేశాలకు ఆమోదయోగ్యమైన ఒప్పందం అంటున్న అమెరికా వాణిజ్య కార్యదర్శి
- జులై 8 లోపు 26 శాతం సుంకం మినహాయింపు కోరుతున్న భారత్



జూన్3,(నిజం చెపుతాం) భారతదేశం-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలోనే ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న సుంకాల ప్రతిష్టంభన నేపథ్యంలో చర్చలు ఊపందుకున్నాయని, రెండు దేశాలకూ ఆమోదయోగ్యమైన ఉమ్మడి ప్రయోజనాలపై ఏకాభిప్రాయం కుదిరిందని అమెరికా వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ లుట్నిక్ ఆశాభావం వ్యక్తం చేశారు.వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక (యూఎస్ఐఎస్‌పీఎఫ్) ఎనిమిదో వార్షిక సదస్సులో పాల్గొన్న లుట్నిక్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

## కెనడా జీ7 సదస్సుకు భారత్‌కు అందని ఆహ్వానం..

- కెనడా జీ7 సదస్సుకు భారత్‌కు ఇంకా అందని ఆహ్వానం
- ఆరేళ్లలో తొలిసారి మోదీ గైర్హాజరయ్యే సూచనలు
- ఇది దౌత్యపరమైన భంగపాటంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శ
- భారత్-కెనడా మధ్య ఉద్రిక్తతలే కారణమనే ఊహాగానాలు



## బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోబోము




### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిత ప్రాజెక్టుపై తెలంగాణ మంత్రి తీవ్ర అభ్యంతరం
- ఏపీ బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ
- సముద్రంలో కలిసే నీటిని వాడుకుంటామనడంపై ఉత్తమ్ ఆగ్రహం
- కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు, జీఆర్ఎంబీకి లేఖలు రాసినట్లు వెల్లడి

హైదరాబాద్,జూన్3,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం మరోమారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. హైదరాబాద్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని ఆంధ్రప్రదేశ్ నేతలు పేర్కొనడం విస్మయం కలిగిస్తోందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరించేందుకు మేం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే ఈ విషయంపై గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ)కి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖలు రాశాం.

## నరేందర్... సరెండర్"



- ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆరోపణ
- భోపాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో రాహుల్ ప్రసంగం
- కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం

- రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం
- అన్ని పార్టీల మద్దతు కూడగట్టేందుకు మంత్రి కిరణ్ రిజిజు చర్చలు
- ఢిల్లీ నివాసంలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరకడమే ప్రధాన కారణం



## తెనాలిలో యువకులపై పోలీసుల అమానుషంగా దాడి

- ఏప్రిల్ 24న వివాదం, తర్వాత రోజుల తరబడి చిత్రహింసలు పెట్టారని ఆరోపణ
- గాయాలున్నా... లేవని డాక్టర్లతో సర్టిఫికెట్ ఇప్పించారని ఆగ్రహం



## నీట్ యూజీ-2025 ఆన్సర్ కీ విడుదల




- నీట్ యూజీ 2025 ప్రొవిజనల్ ఆన్సర్ కీ విడుదల
- ఎన్టీఏ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో 'కీ'
- జూన్ 3 నుంచి 5 వరకు అభ్యంతరాల స్వీకరణ
- ప్రతి అభ్యంతరానికి రూ. 200 ఫీజు చెల్లింపు
- సవాళ్ల పరిశీలన తర్వాత తుది 'కీ', ఫలితాలు
- జూన్ 14న నీట్ యూజీ ఫలితాలు వెల్లడి అంచనా

## రైతులకు భూ భద్రత కల్పిస్తాం

### - దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన.....

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం
- మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు
- నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ఎర్రుపాలెం.జూన్ 3, నిజం చెపుతాం:దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే,..

## అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- కర్నూలు జిల్లా కోసిగిలో టీడీపీ నేత కుమారుడి వివాహ వేడుకలో ఉద్రిక్తత
- టీడీపీ పాటలు ప్లే చేశారని పెళ్లి బృందంపై దాడి
- ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన ఏపీ మంత్రి నారా లోకేశ్



కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగిలో తెలుగుదేశం పార్టీ నాయకుడి కుమారుడి వివాహ వేడుకలో చోటుచేసుకున్న ఉద్రిక్తతపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెళ్లి వేడుకలో టీడీపీ పాటలు పెట్టారన్న నెపంతో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు పెళ్లి బృందంపై కర్రలు, ఇటుక రాళ్లతో దాడికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు.ఈ ఘటన గురించి మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎన్నికల్లో తుక్కుతుక్కుగా ఓడించి ఓ మూలన కూర్చోబెట్టినా కూడా వైసీపీకి చెందిన కొందరు సైకోలు తమ పాత బుద్ధిని మార్చుకోవడం లేదు" అని విమర్శించారు.

# కెనడా జీ7 సదస్సుకు భారత్‌కు అందని ఆహ్వానం..

కెనడా ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక జీ7 కూటమి శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈసారి దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది దౌత్యపరమైన వైఫల్యమని పేర్కొంది. ఆరేళ్ల కాలంలో ప్రధాని మోదీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి.నడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరుకావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు.ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్-కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గత ఆరేళ్లలో ప్రధాని మోదీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది.ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయని తెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు. భారత్-పాకిస్థాన్ మధ్యవర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు.జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరిగిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ఆ సమావేశంలో పాల్గొని తన వాణిని వినిపించారు.

# ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోబోము

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరించేందుకు మేం అన్ని విధాలా ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే ఈ విషయంపై గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ)కి, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు లేఖలు రాశాం. అంతేకాకుండా, కేంద్ర మంత్రితో స్వయంగా మాట్లాడి, ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని విజ్ఞప్తి చేశాం. మాకున్న అభ్యంతరాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాం" అని వివరించారు.తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే ఇటువంటి ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం రాజీపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై తగిన సమయంలో సముచిత రీతిలో స్పందిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానానికి కేంద్రం ప్రయత్నాలు

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ తీర్మానాన్ని సభ ముందుకు తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం సాధించే దిశగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు త్వరలో అన్ని ప్రధాన పక్షాల నేతలతో చర్చలు జరిపే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ఈ ఏడాది మార్చి నెలలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ఉన్నప్పుడు అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటన అనంతరం అక్కడ భారీగా కాలిపోయిన నోట్ల కట్టలు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత, మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. అయితే, ఆయనకు ఎలాంటి న్యాయపరమైన విధులు అప్పగించవద్దని కూడా కొలీజియం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.జస్టిస్ వర్మ నివాసంలో కాలిపోయిన నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ త్రిసభ్య కమిటీ తన విచారణలో నోట్ల కట్టల ఘటన నిజమేనని ధృవీకరిస్తూ, తమ నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగానే కేంద్ర ప్రభుత్వం జస్టిస్ వర్మపై చర్యలు తీసుకోవడానికి ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఎంతో దూరంలో లేదు

వాషింగ్టన్‌లో జరిగిన యూఎస్-ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక (యూఎస్ఐఎస్‌పీఎఫ్) ఎనిమిదో వార్షిక సదస్సులో పాల్గొన్న లుట్నిక్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం సమీప భవిష్యత్తులోనే కుదురుతుందని మీరు ఆశించవచ్చు" అని అన్నారు. ట్రంప్ ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలను వేగవంతం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి.ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వాణిజ్య లోటుకు కారణమవుతున్నాయన్న ఆరోపణలతో భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, చైనా మినహా ఇతర దేశాలపై ఈ సుంకాలను జులై 8 వరకు 90 రోజుల పాటు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో తమ వస్తువులపై అమెరికా విధించిన 26 శాతం అదనపు సుంకం నుంచి భారత్ పూర్తి మినహాయింపు కోరుతోంది. ఈ నేపథ్యంలో జులై 8 లోపు మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయని వార్తలు వస్తున్న తరుణంలో లుట్నిక్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ భారత్, అమెరికా పరస్పరం ఒకరి వ్యాపారాలకు మరొకరు ప్రాధాన్యంతో కూడిన మార్కెట్ ప్రవేశం కల్పించాలని కోరుకుంటున్నాయని, ఇరు దేశాల బృందాలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. కాగా, ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌లో పర్యటిస్తోంది. గత నెలలో, భారత ప్రధాన సంప్రదింపుల అధికారి, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వాషింగ్టన్‌లో నాలుగు రోజుల పర్యటన ముగించారు. వాణిజ్య చర్చలకు మరింత ఊతమిచ్చేందుకు వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా ఇటీవల వాషింగ్టన్‌లో పర్యటించారు.

# దేశంలో 4 వేలు దాటిన కరోనా కేసులు

దేశంలో కరోనా వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. యాక్టివ్ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో పాటు మరణాలు కూడా నమోదవుతున్నాయి. మంగళవారం నాటికి దేశవ్యాప్తంగా యాక్టివ్ కొవిడ్-19 కేసుల సంఖ్య 4 వేల మార్కును దాటింది. గడిచిన 24 గంటల్లో ఐదుగురు ఈ మహమ్మారికి బలయ్యారు.కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ప్రస్తుతం దేశంలో మొత్తం 4,026 యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నాయి. దేశంలో నమోదవుతున్న కేసుల్లో కేరళ అగ్రస్థానంలో కొనసాగుతోంది. మంగళవారం ఒక్కరోజే కేరళలో 171 కొత్త కేసులు వెలుగుచూడగా, రాష్ట్రంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,416కి చేరింది.దేశ రాజధాని ఢిల్లీలోనూ కొవిడ్ కేసుల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. కొత్తగా 124 మందికి వైరస్ సోకినట్లు నిర్ధారణ కావడంతో, ఢిల్లీలో యాక్టివ్ కేసుల సంఖ్య 393కు పెరిగింది. మహారాష్ట్రలో తాజాగా 69 కొత్త కేసులు నమోదవగా, అక్కడ యాక్టివ్ కేసుల సంఖ్య 494కు చేరింది. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా 11 కేసులు నమోదు కాగా, ఆ రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 372గా ఉంది.ఐసీఎంఆర్ వివరణదేశంలో, ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో కొవిడ్ కేసుల పెరుగుదలకు ఒమిక్రాన్ సబ్ వేరియంట్లే కారణమని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బహల్ సోమవారం ధృవీకరించారు. ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న ఈ సబ్ వేరియంట్లు తీవ్రమైనవిగా వర్గీకరించబడలేదని ఆయన స్పష్టం చేశారు.

# నీట్ యూజీ-2025 ఆన్సర్ కీ విడుదల

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్ యూజీ) 2025కు సంబంధించిన ప్రొవిజనల్ ఆన్సర్ కీ విడుదలైంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూా%) మంగళవారం ఈ 'కీ'ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. పరీక్ష రాసిన అభ్యర్థులు తమ సమాధానాలను సరిచూసుకుని, ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేయడానికి అవకాశం కల్పించారు.ఈ ఏడాది మే 4వ తేదీన నీట్ యూజీ 2025 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ప్రొవిజనల్ ఆన్సర్ కీని అభ్యర్థులు %చీూా% అధికారిక పోర్టల్ అయిన %అవవ్.ఞు.అఱ.అఱ% ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థుల సౌలభ్యం కోసం ఆన్సర్ కీ డౌన్‌లోడ్ చేసుకునేందుకు డైరెక్ట్ లింక్‌ను కూడా వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.ప్రొవిజనల్ ఆన్సర్ కీపై అభ్యంతరాలు ఉన్నవారు ఆన్‌లైన్‌లో తమ సవాళ్లను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇందుకుగాను జూన్ 3వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు గడువు విధించారు.

# తెనాలి ఘటన: పోలీసుల తీరుపై జగన్ సంచలన ఆరోపణలు

తెనాలిలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముగ్గురు యువకులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని, వారిపై అక్రమ కేసులు బనాయించి, చిత్రహింసలకు గురిచేశారని ఆయన మండిపడ్డారు. ఇవాళ తెనాలిలో యువకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పలు సంచలన ఆరోపణలను మీడియా ముందుంచారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వ్యవహరించారంటూ ధ్వజమెత్తారు. జగన్ ఏం చెప్పారంటే...!వైఎస్ జగన్ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనాలికి చెందిన రాకేష్ (జొమాటో ఉద్యోగి, హైదరాబాద్‌లో పనిచేస్తాడు), మంగళగిరికి చెందిన షేక్‌బాబ్ జాన్ విక్టర్ (జూనియర్ అడ్వకేట్), కరీముల్లా (మెకానిక్) అనే ముగ్గురు యువకులు ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అణగారిన వర్గాల యువకులని జగన్ పేర్కొన్నారు.ఏప్రిల్ 24న తెనాలిలోని ఐతానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కానిస్టేబుల్ సివిల్ డ్రెస్సులో ఎవరితోనో గొడవపడుతుండగా, ఈ యువకులు జోక్యం చేసుకుని, "మా ఏరియాకు వచ్చి ఎందుకు గొడవ చేస్తున్నారు?" అని ప్రశ్నించారని జగన్ తెలిపారు. ఇదే వారు చేసిన తప్పయిందని ఆయన అన్నారు. ఆ కానిస్టేబుల్ జాన్ విక్టర్ బైక్ తాళాలు, ఫోన్ లాక్కున్నాడని, వారు వాటిని తిరిగి తీసుకున్న తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారని వివరించారు.అయితే, మరుసటి రోజు ఏప్రిల్ 25న, సదరు కానిస్టేబుల్ మరికొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాలను కొట్టుకుంటూ తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. ఆ రోజు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఏప్రిల్ 26న ఉదయం, స్టేషన్ సమీపంలోని ఐతానగర్ రోడ్డుపైకి తీసుకెళ్లి మళ్లీ విచక్షణారహితంగా కొట్టారని, వారి పరువు ప్రతిష్ఠలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్క పోలీస్ స్టేషన్ సీఐ కూడా పాల్గొన్నారని జగన్ ఆరోపించారు. కాళ్లపై లాఠీలతో కొట్టడం వల్ల తీవ్రమైన గాయాలయ్యాయని, బొబ్బలు కట్టిన దృశ్యాలను ఆయన ప్రస్తావించారు.ఏప్రిల్ 27న, అంటే మూడో రోజు, యువకులను మరో రోడ్డు సెంటర్ అయిన లింగారావు సెంటర్‌కు తీసుకెళ్లి పట్టపగలు మళ్లీ రెండోసారి దారుణంగా కొట్టారని జగన్ వివరించారు. మూడు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్న విక్టర్ జేబులో పోలీసులే ఒక కత్తి పెట్టి, ఇద్దరు వీఆర్ఓలను పిలిపించి, అతని వద్ద మారణాయుధం దొరికినట్టు పంచనామా రాసుకున్నారని సంచలన ఆరోపణ చేశారు. "మూడు రోజులు మీ దగ్గరే ఉన్న వ్యక్తి జేబులోకి కత్తి ఎలా వచ్చింది?" అని జగన్ పోలీసులను సూటిగా ప్రశ్నించారు.

# "నరేందర్... సరెండర్"

పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోదీ లొంగిపోయారని ఆయన విమర్శించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఆపరేషన్ సిందూర్ ప్రారంభం కాగానే ప్రధాని మోదీకి డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. "మోదీజీ.. ఏం చేస్తున్నారు అని ట్రంప్ ఫోన్‌లో అడిగారు. 'సరెండర్.. సరెండర్' అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను మోదీ తు.చ. తప్పకుండా పాటించారు" అని రాహుల్ గాంధీ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ గతంలో అగ్రరాజ్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నదని గుర్తుచేశారు. "అమెరికా బెదిరింపులను కూడా లెక్కచేయకుండా ఇందిరా గాంధీ హయాంలో 1971లో పాకిస్థాన్‌ను భారత్ విచ్ఛిన్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడింది, ఎప్పటికీ తలవంచదు. గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్ వంటి మహనీయులంతా అగ్రరాజ్యాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులే" అని రాహుల్ గాంధీ అన్నారు.

# విజయవాడలో రేషన్ షాపులు తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల

విజయవాడ విద్యాధరపురం సర్కిల్ లో షాప్ నెంబర్ 10, మరియు 15 చౌక దుకాణాల్లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్ సౌరబ్ గౌర్ తో కలిసి నేడు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై ధ్వజమెత్తారు.వైసీపీ ఐదేళ్ల చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావు అని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. సంక్షేమం పేరుతో అవినీతి చేశారు కనుకే ప్రజలు తిరస్కరించారన్నారు. రేపు (జూన్ 4) దీపావళి, సంక్రాంతి కలిపి పండగ చేసుకుందాం అని పిలుపునిచ్చారు. "గతేడాది జూన్ 4న రాక్షస పాలనకు ముగింపు పలికిన సందర్భాన్ని దీపావళిగా జరుపుకోవాలి. ప్రతి ఇంటి వద్ద రంగులతో ముగ్గులు వేసి సంక్రాంతిలా ఆనందంగా జరుపుకోవాలి" అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుక జరిపారు.ఇవాళ తన పర్యటనలో, తొలుత విజయవాడ విద్యాధరపురంలో వృద్ధ దంపతులు ఇంటికి వెళ్లిన మంత్రి నాదెండ్ల స్వయంగా రేషన్ సరుకులు అందజేశారు. కొద్దిసేపు వృద్ధ దంపతులతో మాట్లాడారు.. కొత్త రేషన్ విధానం అమలుపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా డీలర్లు ఇచ్చే బియ్యం నాణ్యతపై స్థానికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు..అనంతరం విద్యాధరపురం చెరువు సెంటర్ నందున రెండు షాపులను మంత్రి తనిఖీ చేశారు. బయట డిస్ప్లే బోర్డు ఏర్పాటు. ఇంటర్నెట్ సౌకర్యం, సర్వర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.డీలర్ల అందిస్తున్న మెటీరియల్ నిల్వలు పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇంటింటికీ సేవ లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. ఎనీ టైం రేషన్ అదేవిధంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 తేదీల్లోపు ఉదయం సాయంత్రం వేళల్లో రేషన్ షాప్ నుంచి లబ్ధిదారులు వారి అనుకూలమైన సమయంలో రేషన్ సరుకులు తీసుకున్న సౌకర్యం కల్పించామన్నారు.జూన్ ఒకటో తేదీ నుంచి ఇప్పటికి మూడు రోజుల్లో 62 లక్షల 14 వేల కార్డుదారుల కుటుంబాలకు రేషన్ సరుకులను అందించమన్నారు. అంటే దాదాపు 42.14 శాతం మందికి మూడు రోజుల్లో సరుకులు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 65 సంవత్సరముల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ లోపు వారి ఇంటి వద్దకే సరుకులు అందజేస్తామని మాటిచ్చామని అన్నారు... అందులో భాగంగా మూడు రోజుల్లోనే ఆరు లక్షల మందికి వారి ఇంటి వద్దనే సరుకులు అందజేసినట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీ లోపు మిగిలిన వృద్ధులు దివ్యాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులు అందజేస్తామని వివరించారు.రేషన్ షాప్‌లలో వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న పాత విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాం అని గుర్తు చేశారు. రేషన్ సరఫరాలో పొరపాట్లకు తావులేకుండా సేవా భావంతో పని చేయాలని డీలర్లకు సూచించారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలి

**- ప్రజా పాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించాలి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 03(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో ప్రజల నుండి రేషన్ కార్డుల కొరకు స్వీకరించిన దరఖాస్తులను పూర్తిగా దర్యాప్తు చేయలేదని మంగళవారం రోజు స్థానిక జిల్లా సివిల్ సప్లై అధికారి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రమును సమర్పించారు. ఇట్టి విషయాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా ప్రయోజనార్థం కొత్తగా గతంలో ఉన్న రేషన్ కార్డులందు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించమని గొప్పలు చెప్పుకుంటున్నా సందర్భంలో ఈ సంవత్సరం జనవరి మాసంలో ప్రజా పాలన వార్డుల వారీగా మరియు జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో ఏర్పాటుచేసి అందులో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయుటకు గాను దరఖాస్తులు స్వీకరించి ఉన్నారు కానీ కొన్ని మున్సిపల్ వార్డులకు సంబంధించి అదేవిధంగా జిల్లాలోని కొన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన రేషన్ కార్డు దరఖాస్తుల సమాచారం జిల్లా సివిల్ సప్లైకి రెవెన్యూకి అందలేదని సమాచారం కావున ఏ వార్డులకు సంబంధించిన దరఖాస్తులు అదే విధంగా ఏ ఏ గ్రామాలకు సంబంధించిన దరఖాస్తులు మీకు చేరలేదో అట్టి సమాచారం సేకరించి సంబంధిత శాఖ అయినటువంటి గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీల నుండి సమాచారం స్వీకరించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పంపిణీ జరిగే విధంగా చూడగలరని ప్రభుత్వాన్ని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం కవిత నర్సింహాచారీ,రాజు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం- రైతుల చుట్టం

**- భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి**



సంస్థాన్ నారాయణపురం,జూన్ 2, (నిజం చెపుతాం):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఆదేశానుసారం నేటి నుండి 20 తారీకు వరకు 18 రోజులపాటు రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నారు.ధరణి పోర్టర్ లో పరిష్కారం కానీ సమస్యలను రెవిన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తు పెట్టుకోవాలని సమస్యలను గుర్తించి అధికారులు పరిష్కారము చేసే విధంగా కృషి జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా సాదా బైనామా కు పరిష్కారం చూపుతున్నారని భూ యజమానులు వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరనైనది.ధరణి స్థాన%శీ% లో కొత్త భూమి హక్కుల రికార్డు.హక్కుల రికార్డులలో తప్పుల తప్పుల సవరణ అవకాశము తెలంగాణ ప్రభుత్వం కల్పించడం జరిగిందని ఇట్టి కార్యక్రమాన్ని యావత్ తెలంగాణ రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గుడిమల్కాపురం గ్రామం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరంటో త్ శ్రీనివాస్ నాయక్,డిసిసి కార్యదర్శి ముద్దంగుల నరసింహ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నె నర్సింహారెడ్డి,మన్నె శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి సుగుణమ్మ,మండల సెక్రెటరీ కురుమిద్ద గోపాల్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు సందీప్ గౌడ్,సయ్యద్ సాహెబ్,పల్లె నాగరాజు,ఏనుగు రఘుపతి రెడ్డి,చిలువేరు అంజయ్య, తదితరులు,పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రవీందర్ రెడ్డిని పరామర్శ...

**- టీజేయూ జిల్లా అధ్యక్షులు ఎండ .షానూర్ బాబాలి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 03(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు,జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి తండ్రి అయినా నోముల సీత రామ్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజున జర్నలిస్ట్ నోముల రవీందర్ రెడ్డి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు,ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,టీజేయూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకై ప్రచార జాత



**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 03(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కొరకు చేపట్టిన ప్రచార జాతను జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు ప్రారంభించి మాట్లాడుతూ...సామాజిక స్పృహ కలిగిన సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకై ప్రచార జాత నిర్వహించడం అభినందనీయం,ఈ సంవత్సరం జిల్లాలో ఎస్ఎస్సి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాను ఏడవ స్థానంలో నిలిపినటువంటి ఉపాధ్యాయులను అభినందిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన,అన్ని విలువలతో కూడిన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ మాట్లాడుతూ...ఈ విద్యా సంవత్సరం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తున్నటువంటి టీఎస్ యుటిఎఫ్ కేవలం హక్కుల కొరకే కాదు బాధ్యతల కొరకు కూడా నిలబడుతుందని తెలియజేశారు,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడం అనేది బాధ్యతగా తీసుకొని ఈరోజు జిల్లాలో ప్రచార జాత నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ఎల్కేజీ యూకేజీ తరగతులు ప్రారంభించాలని,తరగతి ఒక ఉపాధ్యాయుని నియమించాలని ప్రాథమిక విద్య బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర ఆడిడి కమిటీ కన్వీనర్ జే యాకయ్య మాట్లాడుతూ...తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపి తమ ఆదాయంలో ఎక్కువ మొత్తం ఫీజులు చెల్లించి అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్య అందుతుందని అందువల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల పంపించాలని,రాబోయే కాలంలో మనమందరం కలిసి ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని సౌకర్యాల సమకూర్చు కొనుటకు కోసం కృషి చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె.సత్యనారాయణ, టీజీజెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య,మెతుకు సైదులు,టి.ఎస్.ఎం.ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే మమత, కోశాధికారి బి.ముత్యాలు,కార్యదర్శులు కె.రాజగోపాల్,ఎస్ సుధర్మారెడ్డి,కే.రవికుమార్,జీవీ రమణారావు,శ్రీదేవి, జిల్లా కమిటీ సభ్యులు సంగు వనిత,పి.గోపాలకృష్ణ,డి.వెంకన్న, బి నర్సిరెడ్డి,డి.రవి, సుదర్శన్ రెడ్డి,పి.మురళి, సయ్యద్,కె.వెంకన్న, సీనియర్ కార్యకర్తలు సంజీవ రెడ్డి,బాలసుబ్రమణ్యం,జిల్లా విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి,సెక్టోరియల్ అధికారి పి.లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, జూన్ 3 (నిజం చెపుతాం) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం గోపాలపురం, నాగాయపల్లి గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గోపాలపురం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు .ఎన్నో సంవత్సరాల నుండి భూ సమస్యలు కోసం ఇబ్బంది పడుతున్న రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ చెన్న కిష్టయ్యను సన్మానించిన లయన్ క్లబ్ గవర్నర్



తుర్కపల్లి, జూన్ 3(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలో లయన్ క్లబ్ డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య , మీర్పేట్ ఏం ఎస్ రెడ్డి లయన్ క్లబ్ ఐ హాస్పిటల్ అడ్వైజర్ గుడి గంటల రాములు లు చేస్తున్న సేవలను గుర్తించి 320 సి జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ వి కృష్ణ ప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ



యాదగిరిగుట్ట,జూన్3(నిజంచెపుతా) విత్తన స్వయం సమృద్దే లక్ష్యంగా రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీకి వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం పంపిణీ చేసిన విత్తన పంపిణీ కార్యక్రమం మంగళవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట క్లస్టర్ పరిధిలో రైతు వేదికలో 45 మంది అభ్యుదయ రైతులకు నాణ్యమైన విత్తన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ సుధారాణి, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త కవిత కిరణ్,ఏఈఓ లు ప్రణయ్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, విరన్ కుమార్, మరియు రైతులు పాల్గొన్నారు.

# పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



జన్నారం , జూన్ 03 , (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని తపాలపూర్ గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొత్తపెల్లి మహేష్ కుటుంబానికి పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం 50 కేజీల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సభ్యులు, పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, కుమార్, గ్రామస్తులు అజయ్ కుమార్, రాజేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం...

**- మన ఊరి పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడి లో చేర్పిద్దాం.**
**- టి.ఎస్. యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి, రామలింగయ్య మరియు గేర నరసింహ పిలుపు.**
**- విద్యార్థుల నమోదు ప్రచార జాతా ప్రారంభించిన మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు.**



మునుగోడు జూన్ 03 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు - మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది.ఈ కార్యక్రమానికి ప్రచార జాతాలో మునుగోడు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిక్కుమల్ల రాములు, పెరిక నరసింహ, చండూరు, గట్టుప్పల మండల బాధ్యులు, సైదులు, గంగాధర్ వెంకటేశం మరియు మునుగోడు మండలంలని గూడపూర్ కొరటికల్, మునుగోడు, సింగారం, ఊకోండి, పులివెల, కోతులారం, ఇప్పర్తి, కిష్టాపురం మరియు తాళ్ల వెల్లంల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు...

# బోడలదిన్నె గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు

**-తాసీల్దార్ సైదులు గౌడ్**

నేరేడుచర్ల, జూన్ 3 నిజం చెపుతాం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం అమలు చేస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ సురిగి సైదులుగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని బోడల్ న్న గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈనెల 18 వరకు అన్నీ గ్రామాల్లో భూభారతి రెవిన్యూ సదస్సులు -నిర్వహిస్తున్నందున ఏదైన సమస్య ఉంటే ప్రశాంతమైన వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.



సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ మౌనిక రైతులు తదితరలు పాల్గొన్నారు.

# నాణ్యమైన వరి విత్తనాలను అందజేస్తున్న మండల వ్యవసాయ అధికారి జావిద్

నేరేడుచర్లజూన్, 3(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల మేడారం గ్రామ రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులందరూ నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని అప్పుడే అధిక దిగబడి వస్తుందని ఏఓ జావిద్ అన్నారు. జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో చేపట్టిన నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం అనే కార్యక్రమాన్ని మంగళవారం మండలంలో ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినప్పుడే 10 నుంచి 15 శాతం అధిక దిగుబడి వస్తుందన్నారు. నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిధోధన స్థానం ద్వారా సేకరించి కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే ఆ విత్తనాలను రెండు మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. ఎంపికైన రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించన్నుట్ల



పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకవెళ్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, ఏఈవోలుహరిఅన్వేష్,నిర్మల,స్నేహ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**- యూటీఎఫ్ జిల్లా ప్రధాన క్యాదర్శి సిరికొండ అనీల్ కుమార్.**

నేరేడుచర్ల, జూన్ 3/ నిజం చెపుతాం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనీల్ కూమార్ అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో మన పిల్లల్ని మన ఊరి బడిలోనే చేర్పిద్దాం అనే నినాదంతో ఏర్పాటు చేసిన జాతాను మంగళవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మదు, ఎల్. శ్రీనివాస్ రావుతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే కార్పోరేట్ విద్యకు ధీటుగా బోధన చేస్తారని, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్లతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని అన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ



చిన్నారులను చేర్పించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకనీడు యూటీఎఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్. శ్రీనయ్య, అక్కయ్య బాబు, నాగేశ్వరరావు, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, రవీందర్ రెడ్డి, నాయకులు నర్సింహారావు, రాఘవరెడి,డ యాదగిరి వెంకట నర్సయ్య, వెంకటేశ్వర్లు తదితరుల ఉన్నారు.

# అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం...

హుజూర్ నగర్ జూన్ 3 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలో స్థానిక ఇందిరా సెంటర్ నందు అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు 60నుంచి 65 సంవత్సరాలకు పెంచినందుకు మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష నుంచి రెండు లక్షలు ప్రకటించినందుకు ఐ ఎన్ టి యు అనుబంధ ఇందిరా ప్రియదర్శిని అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు శ్రీ కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రివర్యులు దనసరి సీతక్క కి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య బ్లాక్ ఐఎన్టీయూసీఅధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లక్ష నుంచి రెండు లక్షల వరకు రిటైర్మెంట్ వయస్సు 65 సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వం పెంచడం అభినందనీయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయిఅని, సామాజిక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. యూనియన్ నాయకులు అంగన్వాడి టీచర్స్ మరియు



హెల్పర్స్ స్వీట్లు పంచుకున్నారు రాష్ట్రా ప్రభుత్వానికి ఐఎన్టియుసి నాయకులు అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి ఐఎన్టీయూసీ నాయకులు సలిగంటి జానయ్య మద్దం నాగేందర్ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు డి శాంతరాజ్యం.. రాములమ్మ కె సునిత కుమారి ఎన్.సుధరాణి. కె.కళ్యాణి.సుజాత. రేణుకా. అక్కమ్మ.. తిరుపతమ్మ. తదితరులు పాల్గొన్నారు

# బీసీ సంక్షేమ సంఘం రెండో వార్డ్ యూత్ అధ్యక్షుడి నియామకం...

హుజూర్ నగర్ జూన్ 3 నిజం చెపుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని రెండో వార్డు యూత్ అధ్యక్షుడిగా వేముల అఖిల్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ రావు మంగళవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత అని రంగాల్లో ముందుండాలని బీసీలకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన ప్రభుత్వ పథకాలు సాధించడంలో బిసి యువత కీలకమైన పాత్ర పోషించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపట్టి బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం ఇవ్వాలని నిర్ణయిస్తూ శాసనసభలో ఆమోదం తెలిపిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని అట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కుల గణన కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని అదేవిధంగా ,తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లుని వెంటనే ఆమోదం తెలపాలని, స్థానిక రిజర్వేషన్ తో పాటు విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగపరమైన రక్షణ



చట్టాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, చిలక రాజ్ అజయ్ కుమార్, వార్డు ఇన్చార్జులు, బండి నాగేశ్వరరావు, యుగంధర్ ఆచారి, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి హనుమాచారి, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్ వెంకటరత్నం క్రాంతి కుమారబ్రహ్మాచారి, వై లింగరాజువెంకటరమణ, రాగి రాజశేఖరకర్నే కృష్ణ, రావి నూతల ఇందిర, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు దుస్తుల పంపిణీ



నేరేడుచర్ల జూన్ 3(నిజం చెపుతాం న్యూస్):లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జానల్ దిన్న గ్రామ నివాసి లయన్స్ క్లబ్ సభ్యులైన తక్కెళ్ళ నాగార్జున సహకారంతో ఈరోజు జానలదిన్నె గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సంబంధించిన ఆవుల ప్రమీల మరియు ఆవుల ఎల్లమ్మ లకు కడు బీద పరిస్థితులు ఉన్న వారికి దుస్తులు మరియు బీద కుటుంబానికి నెలకు సరిపడు బియ్యము నిత్యవసర సరుకులు మొత్తం విలువ 3500 రూపాయలతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి హార్దిక సహాయం తక్కేల నాగార్జున, డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం గురించి క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి బట్టు మధుగారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిరుపేదలకు అందుబాటులో ఉంటూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చాలా ప్రభాకర్ రెడ్డి క్లబ్ సెక్రటరీ గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి తక్కెళ్ళ నాగార్జున రాపోల్ నవీన్ గ్రామ మహిళలు పాల్గొన్నారు

# జూనియర్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు లకు ఆహ్వానం

**- మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య విజ్ఞప్తి**

పాలక వీడు జూన్ 3 నిజం చెపుతా న్యూస్ సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం లలో గెస్ట్ లెక్చరర్స్ గా పని చేసేందుకు స్థానికమండలంలోని మహిళ విద్యావంతుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధించిన సబ్జెక్టులలో ఎమ్మెల్సీ బీడీ అర్హత కలిగిన వారు తెలుగు,ఇంగ్లీష్,సివిక్స్, ఎకనామిక్స్,కామర్స్,నర్సింగ్ కోర్సులలో బోధించుటకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల నాలుగో తేదీ




నుంచి ఏడవ తేదీ వరకు కాలేజీలోని స్పెషల్ ఆఫీసర్ గారికి దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు ఆయన వెంట ఎస్ ఓ సుజాత ఉన్నారు

# జాతీయ కబడ్డీ రెఫరీగా కొంపెల్లి వీరస్వామి

గరిడేపల్లి జూన్ 3 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం బీచ్ లో ఈనెల 5 నుండి 8 వ తేదీవరకు జరగబోతున్న 12వ జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు గాను టెక్నికల్ ఆఫీసియల్ (అంపైర్) గా ఎన్నికైనటువంటి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి వీరస్వామి ఎన్నికైనట్టు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కాసాని వీరేశం ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలపడం జరిగినది. ఈ జాతీయ




స్థాయి పోటీలకు భారతదేశం నలుమూలల నుండి అన్ని రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొంటారు గతంలో 49వ జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో కూడా రెఫరీ గా, మరియు వివిధ రాష్ట్రస్థాయి కబడ్డీ రెఫరీ గా వ్యవహరించడం జరిగినది. ప్రస్తుతం హైదరాబాద్ జాన్సన్ గ్రామర్ స్కూల్ సిబిఎస్సి నాచారం స్కూల్ లో కబడ్డీ కోచ్ గా ఉద్యోగం చేస్తున్నారు ఈ ఎన్నికపై స్కూల్ ప్రిన్సిపల్, యాజమాన్యం మరియు తెలంగాణ కబడ్డీ క్రీడాకారులు క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బృగుమాలిక సోమేశ్వర సోమప్ప స్వామి దేవస్థానం

**- నూతనధర్మకర్త మండలి నియమాకంకొరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల**

నేరేడుచర్ల జూన్ 3( నిజం చెపుతాం న్యూస్ ): బృగుమాలిక సోమేశ్వర స్వామి దేవస్థానం సోమవారం గ్రామం నేరేడుచర్ల మండలం సూర్యాపేట జిల్లా నందు ధర్మకర్తల మండలి నియామకముకొరకు శ్రీయుత ఉప కమిషనర్ దేవాదాయ ధర్మ శాఖ హైదరాబాద్ గారి ఆర్ సి నెంబర్



%ఖ%1 / 10 18 / 2022 తేదీ 2 -4- 2025 ద్వారా ఇచ్చి ఉన్నారు ఆసక్తి గలవారు ఎవరైనా దరఖాస్తు చేసుకొనుటకు 20 రోజులలో శ్రీయుత సహాయ కమిషనర్హూహూనల్లగొండ గారి ద్వారా దరఖాస్తులు పంపగలరని కోరనైనది ఇట్లు ఆలయ ఇంచార్జ్ మేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి సమావేశంలో తెలిపారు.

# ద్విచక్ర వాహనం గేదెను ఢీకొని వ్యక్తి మృతి

గరిడేపల్లి జూన్ 3 (నిజం చెపుతాం) ద్విచక్ర వాహనం గేదె ను ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. సోమవారం రోజు రాత్రి జరిగిన సంఘటన గురించి గరిడేపల్లి ఎస్ ఐ చలి కంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కోదండరాంపురం గ్రామానికి చెందిన మచ్చ సందీప్ అను అతను సోమవారం రోజు రాత్రి సమయంలో నేరేడుచర్ల గ్రామంలో తన స్నేహితుడిని తన యెక్క పల్సర్ బండి పై ఎక్కించుకొని పెడవీడు గ్రామానికి వెళ్ళి అతన్ని దించి తిరిగి తన గ్రామానికి



వస్తుండగా రాత్రి మృతుడు రాయినిగూడెం గ్రామం శివారులోని శ్రీ విజయ రైస్ మిల్ వద్దకు రాగానే, అకస్మాత్తుగా గేదె పొలంలో నుండి రోడ్ పై రావడం తో మృతుడి అట్టి గేదెను బలంగా డీకొట్టి క్రిందపడి తలకు బలమైన గాయాలు తగిలి అక్కడిక్కడికే మరణించినాడని తండ్రి మచ్చ సైదులు పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## భూ భారత్ రెవెన్యూ సదస్సులో..పాల్గొన్న శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్





రామగుండం ఆర్ సి,జూన్ 3,(నిజం చెపుతాం) రామగుండం నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ స్థానిక అంతర్గం మండల ఏక్లాస్పూర్ గ్రామంలో నిర్వహించిన భూ భారత్ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో.. పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలకు భూసంబంధిత సేవలు సులభంగా,పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడినట్టు తెలిపారు.కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ సహా రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు,పట్టాదారుల పాస్‌బుక్లు,నక్షల ప్రకటనలు,హక్కుల గుర్తింపు వంటి అంశాలపై అధికారులు ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు.భూ నమోదు ప్రక్రియలను వేగవంతం చేయాలని,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.ఈ సదస్సులో..గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు,ముఖ్య కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, అధికారుల సమక్షంలో తక్షణ పరిష్కారానికి దోహదపడే ఒక మౌలిక వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను హృదయపూర్వకంగా గుర్తించి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడం ద్వారా..అధికార యంత్రాంగానికి ప్రోత్సాహం కలిగింది.

## ఖని:రెండు కోట్ల రూ రూపాయల నిధులతో.. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు..





రామగుండం ఆర్ సి,జూన్ 3,(నిజం చెపుతా%శీ%) ముఖ్య కూడళ్లలో.. మెరుగైన విద్యుత్ సదుపాయాలు అందుబాటులోకి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణంలో..అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.2 కోట్ల నిధులతో టి యు ఎఫ్ ఐ డి పథకం కింద సెంట్రల్ లైటింగ్,స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు ప్రారంభించారు.ఈ ప్రాజెక్టు ద్వారా..పట్టణంలోని ప్రధాన రహదారులు, వంతెనలు,ముఖ్య కూడళ్లలో మెరుగైన విద్యుత్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో.. రామగుండం నియోజవర్గం అభివృద్ధి జరుగుతుంది ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ ఈ కార్యక్రమంలో.మున్సిపల్ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులతో పాటు, మున్సిపల్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ప్రత్యేకంగా యువత,మహిళలు, వృద్ధులకు రాత్రి సమయంలో సురక్షిత వాతావరణం కల్పించేందుకు ఈ లైటింగ్ సదుపాయాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతాయని,ప్రజల సహకారంతో రామగుండం పట్టణాన్ని ఒక ఆదర్శ మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తి కి,05 రోజుల జైలు శిక్ష



రామగుండం ఆర్ సి, జూన్ 3,( నిజం చెపుతాం) రామగుండం ట్రాఫిక్ సిఐ బీ.రాజేశ్వరరావురామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బీ. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో.. డ్రంక్%ం%డ్రైవ్ లో దొరికిన 5 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా.. 8,000 రూ.జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన శనిగరపు సుమన్ కు, 05 రోజుల జైలు శిక్ష విధించారు.కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

# జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు





మహబూబాబాద్ జూన్ 3 టౌన్ రిపోర్టర్( నిజాం న్యూస్)రెవెన్యూ గ్రామసభలను భూ సమస్యలు ఉన్న రైతులు,ప్రజలు వినియోగించుకోవాలి జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలుభూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టంజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించిఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారుఇప్పటికే స్థానిక తహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలని దరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుట కు సహకరించాలన్నారు జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు,ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

## సింగరేణి మెడికల్ కళాశాలలో నూతన జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే





రామగుండం జూన్ 3, (నిజం చెపుతాం) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ గోదావరిఖని పట్టణంలోని,ప్రముఖ సింగరేణి మెడికల్ కాలేజ్ మెడికల్ కాలేజీలో నూతనంగా 15 లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్నాసియాన్ని (జిమ్) ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విద్యార్థులతో అనౌపచారికంగా ముచ్చటించారు.వారి విద్యా, వసతి,ఆరోగ్య సంబంధిత సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా మద్దతు ఇవ్వనుందని, కళాశాలలో మరింత ఆధునిక వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు మంచి ఫిజికల్ మరియు మెంటల్ హెల్త్ కోసం అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలి.మీరు బాగా చదివి ఉన్నతస్థాయిలో ఎదగాలి.ఇదే మా ఆశయము.విద్యారంగ అభివృద్ధే మన భవిష్యత్ శక్తికి ఆధారం అని తెలిపారు.కాలేజీలో విద్యార్థుల కోసం ఇలాంటి వసతుల అందుబాటులోకి రావడం ఆనందదాయకం అని పేర్కొంటూ,విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని రంగాలలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగల అధ్యక్షులు, తదితరులున్నారు.

## ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని,పరిశీలించిన ఎమ్మెల్యే





రామగుండం జూన్ 3, (నిజం చెపుతాం)ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులుధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్గారు వారి సతిమని మనాలి ఠాకూర్ గ్రాధాలయం చెర్మన్ అన్నయ్య గౌడ్ ప్రత్యేక పూజలు చేయడం జరిగిందిరామగుండం బి-పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి, పరిశీలించారు.సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు.ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతంలోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు.ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటంగా.. మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# ముస్లిం సోదరులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అహమ్మద్ ఖాన్ , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 3,( నిజం చెబుతాం న్యూస్)తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అంతటా "భూభారతి చట్టాన్ని" అమలు చేస్తూ, భూ సమస్యలను పరిష్కరించుటకు ప్రతి గ్రామంలో కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తూ,సత్వర భూసమస్యలపరిష్కారానికిప్రయత్నిస్తోంది.తెలంగాణలలోని ముస్లిం సోదరులు ఈ భూభారతి చట్టాన్నిసద్వినియోగం చేసుకోవాలితమ భూములు రికార్డులలో ఏమైనా లోపాలు ఉన్నా, భూమిఎవరైనా ఆక్రమించుకొని ఉన్న, అధికారులకు ఫిర్యాదులు చేసి సమస్యనుపరిష్కరించుకోగలరు.తమ దగ్గర పాత డాక్యుమెంట్లు, పాత "పాస్ బుక్" ఉండి, ప్రస్తుతం రికార్డులో ఎవరైనా తప్పుడు పద్ధతులలో నమోదు చేసుకుని ఉన్న, ఎవరైనా తమభూమిని ఆక్రమించుకొని ఉన్న, ఈ నెల మూడవ తేదీ నుండి ప్రతి గ్రామంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులలో తమ పాత కాగితాలతో ఫిర్యాదులు అందిస్తూ అధికారుల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలి. గతంలో ధరణి ద్వారా ఏమైనా సమస్యలున్న తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ దగ్గర సమస్యలు పరిష్కారం అయ్యేవి కావు .గత ప్రభుత్వం ఉన్న రెవెన్యూ కోర్టులను కూడా తీసివేయడంతో ముస్లిం సోదరులు తమ విలువైన భూములను చాలా వాటిని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు వచ్చిన భూభారతి చట్టం వల్ల మీ భూములు 50 ఏళ్లకు పైబడి కూడా ఏవరైనా ఆక్రమించుకొని ఉన్న, అక్రమంగా మీ పేరు తొలగించి, ఇతరుల పేర్లు నమోదు చేసుకొని ఉన్నా,ఈ చట్టం ద్వారా మన సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంది.ఈ చట్టం ద్వారా కోర్టులకు తిరగకుండానే, ఆర్డిఓ,లేదా కలెక్టర్ వద్దనే భూ సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే ముస్లింమహిళల పేర్ల మీద భూములు ఉండి,వారు కోర్టు ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉంటే, ప్రభుత్వమే న్యాయ సలహాల కొరకు అడ్వకేట్లను నియమించి, సమస్యను పరిష్కరించే అవకాశం ఉంది. కాబట్టి ముస్లిం సోదరులు తమ విలువైన భూములను ఎవరైనా అక్రమంగా పేరు మార్పిడి చేసుకుని ఉన్నా, భూములు ఆక్రమించుకొని ఉన్నా ,భయపడకుండా, నిరాశ చెందకుండా భూభారతి చట్టం ద్వారా సమస్యను పరిష్కరించుకోగలరు.

## డెలివరీ మహిళకు రక్తదానం చేసి ప్రాణదాత అయినా నిజం న్యూస్ రిపోర్టర్ ప్రణయ్




ఏటూరు నాగారం జూన్ 3:(నిజం చెపుతాం):ఏటూర్ నాగారం మండలంలో ని గవర్నమెంట్ హాస్పిటల్ లో డెలివరీ పేషెంట్ కు అత్యవసరంగా బీ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియడంతో ప్రణయ్ వెంటనే స్పందించి హాస్పటల్ కి వచ్చి రక్తదానం చేసి ప్రాణదాత అయ్యారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ రక్తదాన చేయడం అంటే ప్రాణదానం చేయటంతో సమానం అని, అపోహాలు వీడి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. ప్రణయ్ కు డెలివరీ పేషెంట్ కుటుంబ సభ్యులు వచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల కిషోర్ మరియు హాస్పటల్ సిబ్బంది మురళి పాల్గొన్నారు

## అర్హత పొందిన వికలాంగులు స్క్రీనింగ్ క్యాంప్ కి హాజరవాలి

ఏటూరునాగారం(ములుగు) జూన్3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా నందు గల దివ్యాంగుల అందరికి తెలియజేయునది ఏమనగా, గత ఆగస్ట్ మాసం లో జరిగినటువంటి స్క్రీనింగ్ క్యాంపు నందు హాజరు అయ్యి ఎవరైతే ఏటూరునాగారం లో మార్చ్ 29 నాడు జరిగిన సహాయ ఉపకరణ పంపిణి కార్యక్రమమునకు హాజరు కాని వారు మూడు చక్రాల సైకిల్ మరియు వీల్ చైర్స్ కి అర్హత పొందిన వారు ఏటూరునాగారం , పస్ర, కన్నైగూడెం చెందిన వారు ఎటూరునాగారం నందు గల గిరిజన భవనం నందు పని దినములలో వచ్చి మూడు చక్రాల సైకిల్ మరియు వీల్ చైర్ పొందగలరని కోరుచున్నాము . అలాగే ఎవరికైన మూడు చక్రాల సైకిల్ మరియు వీల్ చైర్స్ కావాల్సిన వారు తగిన ధృవీకరణ పత్రములతో సంబంధిత సీడీపీవో ఎటూరునాగారంకి సమర్పించి మూడు చక్రాల సైకిల్ మరియు వీల్ చైర్స్ పొందగలరు. మరింత సమాచారం కొరకు -9550135694 అన్ని పని దినములనందు సంప్రదిచగలరు అని కోరుచున్నాము.

## డిగ్రీ పాసైన గిరిజన విద్యార్థులు పోటీ పరీక్షల స్క్రీనింగ్ పరీక్షలకు హాజరవ్వాలి

**- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి.**

ఏటూరునాగారం(ములుగు) జూన్3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఐటిడీఏఏటూరునాగారం ఆధ్వర్యంలో పూర్వ వరంగల్ జిల్లా పరిధిలోని డిగ్రీ పాసైన గిరిజన అభ్యర్థులను స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఎంపికైన ఆసక్తి కలిగిన అభ్యర్థులకు కేంద్ర మరియు రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల ఎంపిక కై గ్రూప్స్, పోలీస్, బ్యాంకింగ్, రైల్వేస్, యస్.యస్.సి. మరియు ఇతర ఉద్యోగాలు సాధించేందుకు అవసరమైన ఫౌండేషన్ శిక్షణ తరగతులను రెసిడెన్షియల్ పద్దతిలో ఉచిత కోచింగ్ ఇవ్వడంజరుగుతుంది.ఇందులో భాగంగా గతంలో ఎలాంటి శిక్షణ సౌకర్యం పొందని ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి స్క్రీనింగ్ పరీక్ష ఎంపిక కై %ర్బఎఎఱతీఎశ్రీవ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా కోరబడుచున్నవి. ఇట్టి దరఖాస్తులను 10-06-2025 సాయంత్రం 5:00 గం. వరకు గడువు ఇవ్వనైనది. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో ఉచిత శిక్షణా తరగతులు అనుభవము కలిగిన నిష్టాతులైన శిక్షకులచే శిక్షణ ఇవ్వబడును.అర్హత గల్గిన గిరిజన అభ్యర్థులు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ప్రాజెక్ట్ అధికారి, ఐటీడీఏ ఏటూరునాగారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7569951515 మరియు 8328546015 నెంబర్లకు పని దినాలలో ఉదయం 10:30 గం. నుండి సాయంత్రం 5:00 గంటల లోపు సంప్రదించగలరు.

## రామన్నగూడెం జిపిలో భూభారతి సదస్సు...




**- హాజరైన తహశీల్దార్.**

ఏటూరునాగారం(ములుగు) జూన్3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈ రోజు ఏటూర్ నాగారం మండల పరిధిలో గల రామన్న గూడెం మరియు కోయగూడ ఎల్లపూర్ రెవెన్యూ శివారులలో భూభారతి చట్టం , రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజల నుండి వివిధ సమస్యలపై రామన్నగూడం రెవెన్యూ శివారులలో 60 దరఖాస్తులను మరియు కోయగూడ ఎల్లపూర్ రెవెన్యూ గ్రామ శివారులో 220 మొత్తం 280 దరఖాస్తులను స్వీకరించడం జరిగినది. ఇట్టి సదస్సులకు తహశీల్దార్ మరియు నాయబ్ తహశీల్దార్ లు రెండు టీమ్ లకు అధ్యక్షత వహించి ఇట్టి సదస్సులను నిర్వహించడం జరిగినది. ఇట్టి సదస్సులకు మండల గిర్ధవార్ సిహెచ్ కిరణ్ కుమార్, సీనియర్ సహాయకులుకె. ధనలక్ష్మి, జూనియర్ సహాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే కఠిన చర్యలు...

**- నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా..**
**- నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ములుగు టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ నాయక్ పస్రా ఎస్సై కమలాకర్**
**- వ్యవసాయ శాఖ అధికారి జితేందర్ రెడ్డి ప్రత్యేక టీమ్స్**
**- నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం**
**- విత్తనాలు పురుగుల మందుల విషయంలో రైతులను మోసం చేయాలని చూస్తే ఎవరిని వదిలిపెట్టం**
**- నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం**
**- రైతులు తక్కువ రేటుకు వస్తాయని విడివిడి విత్తనాలు కొనవద్దు**
**- విత్తన ప్యాకెట్లపై ఎక్స్పైర్ డేటు, విత్తనాలు వాడవలసిన తుది తేదీ చూసుకొని కొనాలి.**



గోవిందరావుపేట ప్రతినిధి జూన్ 3 నిజం చెపుతాం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన మూటాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, ఎస్పీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ములుగు జిల్లా పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి ములుగు పోలీస్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# సాగునీటి ద్వారా చెరువులు కుంటలు మొత్తం సస్యశ్యామలం

**- చేస్తానని పొంగులేటి హామీ.**

గార్ల, జూన్ 3, నిజం న్యూస్:- తెలంగాణ మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గార్ల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజ్ఞప్తి మేరకు, ఖమ్మం నివాసానికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన పుల్లూరు వెంకటరెడ్డి, గుండా వెంకటరెడ్డి, రావూరి వెంకట్రామయ్య, ఆళ్ళ సాంబశివరావు, మాజీ జెడ్పిటిసి ఝాన్సీ, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో కలసి ఏజెన్సీ మండలమైన గార్ల అనేక సంవత్సరాల నుండి సాగునీటికి నోచుకోక, అటు సీతారామ ప్రాజెక్టు మరియు మున్నేరు ప్రాజెక్టు దూర ప్రాంతాలకు నీరు వెళుతున్న సందర్భంలో, రైతులు కూలీలు ప్రజలు అందరూ ఇబ్బంది పడుతున్న దృష్ట్యా అనుకూలమైన రీతిలో, గార్ల మండలాన్ని మొత్తం సస్యశ్యామలం సాగునీటి ద్వారా చేయాలని, విజ్ఞప్తి చేసిన మేరకు వెంటనే మంత్రి శ్రీనివాస రెడ్డి స్పందించి, విషయం పై సంబంధిత అధికారులు, దృష్టికి తీసుకురావడం, జరిగిందని, గార్ల మండలాన్ని తప్పకుండా సాగునీటి ద్వారా సస్యశ్యామలం చేయుటకు తన వంతుగా కచ్చితంగా కృషి చేస్తానని కాంగ్రెస్ నాయకులకు హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. స్థానిక ఇరిగేషన్, సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి పిలిపించుకొని, గార్ల మండలం మొత్తం సస్యశ్యామలం కావడానికి దేవాదుల నుండి గాని, సీతారామ ప్రాజెక్టు ద్వారా గాని, మున్నేరు ప్రాజెక్టు ద్వారా గాని, గార్ల మండలం మొత్తమునకు చెరువులు, కుంటలు, సమృద్ధిగా నీటి ద్వారా నిండేటట్లు ప్లాన్ చేసి మ్యాపులతో సహా అందివ్వాలని, అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని మంత్రివర్యులు పొంగులేటి సీఎం, సంబంధిత మంత్రుల దృష్టికి కూడా తీసుకువెళ్లి గార్ల



మండలాన్ని సస్యశ్యామలం చేయుటకు తన వంతు కృషిగా కచ్చితంగా చేస్తానని వెల్లినటువంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులకు హామీ ఇచ్చి ఇచ్చినట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో స్వర్ణపతకం అందుకున్న రమ్యచంద్రికాగౌడ్

**- మహబూబాబాద్ జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ప్రస్తుతం సాక్షి స్టాపర్ ఈరగాని బిక్షం కూతురు ఈరగాని రమ్యచంద్రికాగౌడ్.**
**- జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్శిటీ హైదరాబాద్ (జెఎన్ టియు) లో యంఎస్సీ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో టాపర్ గా నిలిచి బంగారు పతకాన్ని సాధించింది.**
**- హైదరాబాద్ జెఎన్ టియు లో మంగళవారం జరిగిన కార్యక్రమంలోరాష్ట్రగవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని రమ్యచంద్రికాగౌడ్ అందుకున్నారు.**
**- బంగారుపతకం సాదించిన రమ్యచంద్రికాగౌడ్ ను టియుడబ్ల్యూజేయు(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అభినందించారు.**

- మరిన్ని విజయాలు సాధించాలని ఆశీస్సులు అందజేసారు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 3, (నిజం చెబుతాంన్యూస్).సీనియర్ జర్నలిస్ట్, "సాక్షి" దినపత్రిక మహబూబాబాద్ జిల్లా స్టాపర్ ఈరగాని బిక్షం గౌడ్ కుమార్తె రమ్యచంద్రికాగౌడ్ అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి హైదరాబాద్ జెఎన్ టియు వంటి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలో, యంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ లో బంగారు పతకాన్ని సాధించడం




అభినందనీయమనీ శ్రీనివాస్ అన్నారు. జర్నలిస్ట్ ల పిల్లలకు రమ్యచంద్రికాగౌడ్ ఆదర్శనీయమని, ఆమెను స్పూర్తిగా తీసుకుని జర్నలిస్ట్ ల పిల్లలందరు శ్రద్ధగా చదవి మంచి ఫలితాలు సాధించాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు.

# రెవెన్యూ గ్రామసభలను రైతులు, ప్రజలు వినియోగించుకోవాలి

**- జిల్లాలో (2) రెవెన్యూ డివిజన్లు, (18) మండలాలు, (288) రెవెన్యూ గ్రామాలు.**
**- జిల్లాలో నేటి నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు.**
**- భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి నూతన రెవెన్యూ చట్టం.**
**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 3,( నిజం చెప్తాం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం - 2025, రెవెన్యూ గ్రామసభలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు నుండి జూన్ 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం కోసం ఈ సదస్సులను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయనైనదనీ, జిల్లా కలెక్టర్ అన్నారు,రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా దంతాలపల్లి మండలంలో ఇప్పటికే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు,రెండు బృందాలుగా రెవెన్యూ సిబ్బందిని నియమించిఉదయం 9 నుండి 4 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు,ఇప్పటికే స్థానికతహసీల్దారులు పూర్తిస్థాయిలో సంబంధిత రెవెన్యూ గ్రామాలలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్య పరచామని, సమాచారం అందించడం జరిగిందన్నారు,మంగళవారం ఆయన మహబూబాబాద్ మండలం సింగారం, నెల్లికుదురు మండలం, వావిలాల రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం రెవెన్యూ గ్రామసభలను పక్కాగా నిర్వహించాలనిదరఖాస్తుదారులకు ముందస్తు ఫారాలను ఇవ్వాలని వారి యొక్క దరఖాస్తులను పరిశీలించి స్వీకరించాలన్నారు, సదస్సులలో ప్రత్యేక హెల్ప్ డిస్కులను ఏర్పాటు చేయాలన్నారు, వాటి ద్వారా దరఖాస్తుదారులకు తగు సూచనలు చేస్తూ దరఖాస్తులను పూరించుటకు సహకరించాలన్నారు,జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు



చేయాలన్నారు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె. వీరబ్రహ్మాచారి, కురవి మండలం తిరుమలపురం, మొగిలిచర్ల, రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న సదస్సులను పరిశీలించారు,ప్రజలకు అనువైన ప్రదేశాలు గ్రామపంచాయతీ, రైతు వేదికలు, తదితర ప్రదేశాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలతో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పక్కా ప్రణాళికతో సదస్సులు నిర్వహిస్తూ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్, నిర్మల్ గ్రామీణ మండలం అక్కపూర్‌లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అక్కపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేసారు. అనంతరం పాఠశాలలో తరగతిగదులు, ఇంకుడు గుంత, లైటింగ్ వంటి వసతులను కలెక్టర్ పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్లు సరిత, సంతోష్, ఎంపీడీవో గజానన్, గిర్దావర్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా విత్తనాలు నాటే యంత్రం అందజేత




తలమడుగు జూన్ 03( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రంలో మంగళవారం ప్రముఖ విత్తన కంపెనీ అయిన నూజివీడు సీడ్స్ వారు రైతులకు దాదాపు 15000ల విలువ గల విత్తనాలు పెట్టే యంత్రాన్ని రైతులకు ఉచితంగా అందజేశారు గత రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కృషీ విజ్ఞాన కేంద్రాల ద్వారా అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట సాగు పద్ధతిని రైతులకు పరిచయం చేసి రైతులకు సాగు పద్ధతులను వారి చేన్లలోకి వెళ్లి వివరిస్తూ రైతులను అధిక సాంద్రత పత్తి సాగు వైపు వెళ్లాలని సూచిస్తున్నారు ఇందులో భాగంగానే విత్తనాలు విత్తు కోవడం లో కూలీల కొరతను దృష్టిలో ఉంచుకొని కంపెనీ ద్వారా యంత్రాలను రైతులకు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధి రామ్మోహన్ తెలిపారు ఈకార్యక్రమంలో గ్రామ రైతులు జలం మల్లేష్ మేకల నారాయణ నల్ల పద్మాకర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# జన్నారం నూతన ఎస్సై గా అనూష నియామకం

**- ప్రస్తుత ఎస్సై రాజ వర్ధన్ ఆకస్మికంగా బదిలీ**



జన్నారం, జూన్ 3 (నిజం చెపుతాం న్యూస్) : జన్నారం నూతన ఎస్సైగా గొల్లపెల్లి అనూషను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా నియమిస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన గుండేటి రాజవర్ధన్ ను సీపీ కార్యాలయానికి వీఆర్ కు అటాచ్ గా ఆకస్మికంగా బదిలీ చేస్తూ ఆదేశించారు. ఇక్కడ పనిచేసిన రాజవర్ధన్ 2024 మార్చ్ 16న బాధ్యతలు స్వీకరించి, జూన్ 2 వరకు పనిచేశారు. ఎస్సై రాజవర్ధన్ ను ఆకస్మికంగా బదిలీ చేశారు. ఆయన ఎస్సైగా ఇక్కడ పనిచేసిన 14 నెలల కాలంలో అటు అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రజలతోనూ ప్రజాప్రతినిధులతో మమేకమై మంచిపేరు తెచ్చుకొని, మన్ననలు పొందారు. గంజాయిని సేవించే యువకులకు కౌన్సిలింగ్ ఇస్తూ నిర్మూలించడంలోనూ, వాహన దొంగలను పట్టుకోవడంలోనూ, శాంతి భద్రతల పరిరక్షణలోనూ ఆయన మంచి చొరవ చూపారు.

# మేడారం మహా జాతర శాశ్వత పనులు చేపట్టాలి

**- అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి**
**.- మంత్రి సీతక్క.**





ఏటూరునాగారం(ములుగు) జూన్ 03 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షేడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూఅవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, 3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని, త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ఏర్పాట్లుపర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళికరూపొందించుకోవాలని తెలిపారు. జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు. భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారుఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిహరీష్ రావు పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన ఎండి ఫరీద్

**- మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో పేద విద్యార్థులకు నోట్ బుక్, పెన్నుల పంపిణీ. బిమహబూబాబాద్మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ ఆధ్వర్యంలో కంకర్బోర్డ్ కాలని పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ,బిఅనంతరం పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 3,( నిజం చెప్తాం న్యూస్)చినిగిన చొక్కా అయిన తొడుక్కో, కానీ మంచి పుస్తకం కొనుక్కో అంటూ, జీవితంలో విద్యార్థులు తలెత్తుకొని బతికే విధంగా ఆకాంక్షతో పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులందరూ బంగారు భవిష్యత్ కలిగి ఉండాలనే లక్ష్యంతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే తపనతో మంగళవారం పేద విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది అని ఫరీద్ తెలిపారు. పేదోడి ఆయుధం కేవలం చదువు మాత్రమే అని కొనియాడారు. ఒక సిరా చుక్క లక్ష మెదళ్ళ కదలిక, అంటూ ప్రతి పేద విద్యార్థి కలం పట్టి జీవితంలో ఉన్నత స్థాయి కి ఎదగాలని అన్నారు. పేద విద్యార్థుల దీవెనలే హరీష్ అన్నకు సంతృప్తి అని తెలిపారు. నోట్ బుక్ పెన్నుల పంపిణీ కార్యక్రమానికి డి ఎస్ ఎఫ్ ఐ నేతలు గూగులోతు సూర్య ప్రకాష్ సహకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ , ఎం ఎన్ స్వామీ, రిఫీక్ ,యాసిన్, సాజిద్,జాకీర్, జమ్మూ, , యాకుబ్, అల్తాఫ్, దుగ్గి భూపతి,అవారిసంతోష్, దేషబోయిన శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అధికారులు అభివృద్ధిలో భాగస్వాములై అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలి





మహబూబాబాద్ జూన్ 3 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంజిల్లాలో విత్తనాలు,ఎరువులు, యూరియా, డిఏపి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి పట్టణం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయండి మెడికల్,ఇంజనీరింగ్, డిగ్రీ, జూనియర్ కాలేజీ, హార్టికల్చర్ యూనివర్సిటి ల నిర్మాణం, కార్యకలాపాల నిర్వహణకు వేగంగా చర్యలు తీసుకోవాలిభూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ విశాల్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, లతో కలిసి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా,

మహబూబాబాద్ అధికారులతో జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు.

# మన్నె వార్లను పివిజీటీలో కలపడం సరికాదు



జన్నారం, జూన్ 03, (నిజం చెపుతాం న్యూస్): మండల కేంద్రంలో కొలామ్ కమ్యూనిటీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ తోటి చెంచులు కొండ రెడ్డి కులాలు ఏకమై మన్నె వారు హఠావో అని నినాదం పలికారు.మన్నె వార్లను పివిటీజీ లో కలపడం సరైన విధానం కాదని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ పివిటీజీలో మన్నేవాళ్లను కలపరాదు ఇప్పుడు కలుపలేరు, అది రాజ్యాంగ బద్ధంగా చట్టపరంగా వ్యవహారాల ఆచారా సాంప్రదాయాలు తెలిసి ఉండాలని,లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మన్నేవార్ల తెగను పాతాళానికి పంపాలని డిమాండ్ చేశారు.మన్నె వారు కులస్తులు పివిటిజే లో పలికిన మాటలకు తక్షణమే ఉపసంహరించుకోకపోతే వచ్చే 5,6 తేదీల రోజున కౌన్సిలింగ్ ను అడ్డుకుంటామని డిమాండ్ వారు చేశారు. ఈ సమావేశంలో హాజరు అయిన సంఘాలు కొలాం సంఘం రాష్ట్ర కోశాధికారి ఆత్రం ముకుందరావు తోటి సంఘం,కుడుమేత తిరుపతి,చెంచుల వెంకటేష్ కొండల సిదాం రామారావు,ఆదిమా కులం సాంస్కృతిక కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి సిడాం భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థ సమూల ప్రక్షాళన ప్రజల వద్దకే భూ పరిపాలన

## - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు, జూన్ 3 ( నిజం చెపుతాం న్యూస్) ది. 03- 06-2025 న తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం, రెవెన్యూ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులు, మరియు ఇందిరమ్మ కాలనీ శంకుస్థాపనలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో పర్యటించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి నుంచి అనగా ది. 03-06-2025 నుండి 20-06-2025 తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మరియు ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరణ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా రెవెన్యూ శాఖ పనిచేస్తుందని,జిల్లా కలెక్టర్లు మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి అనిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డిరెవెన్యూ మరియు గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి అన్నారు.




# అదిలాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల పట్టణ తెలుగు యువత కమిటీలు



అదిలాబాద్ జూన్ 03,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఇంచార్జ్, పొలిట్ బ్యూరో మెంబర్ బక్కిని నర్సింలు గారిని ఆదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యూవత అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న మంగళవారం మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణ, మండల, యువత కమిటీల గురించి చర్చించడం జరిగింది.మండలం మరియు యువత కమిటీలను ఏర్పాటు చేసుకొని వినతి పత్రాలను వారికీ అందజేయడం జరిగింది. నరసింహులు తెలుగుదేశం పార్టీకి చేస్తున్నటువంటి మంచి పనులను అలాగే అదిలాబాద్ జిల్లాలోని తెలుగుదేశం పార్టీని ముందుకు కొనసాగిస్తున్నటువంటి గాలి పెల్లి నాగన్న కు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో దివాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు తోకల గంగమ్మ, అర్జున అబ్బాయి ,కదరపు దేవిదాస్ దేవదాస్ రాష్ట్ర నాయకులు సందెపుగు రాజశేఖర్, వెంకటేశ్వర్లు , అదిలాబాద్ద పట్టణ అధ్యక్షులు సతీష్, మావల మండల అధ్యక్షుడు లక్ష్మన్న, బోరాజ్ మండల అధ్యక్షులు బరుకుంట అశోక్ , సత్నాల పురుషోత్తం,రాములు, తదితరులు పాల్గొన్నారు

# కీ"శే" పప్పుల వసంత రాణి కుటుంబనికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత...

పాలేరు, జూన్ 3 ( నిజం చెపుతాం న్యూస్ ) పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పోచారం గ్రామానికి కీ"శే" పప్పుల వసంత రాణి భర్త జాన్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా 10,000/- రూపాయలు అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, మాజీ నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ వాడిత్య సెట్ రామ్ నాయక్, మాలే రామిరెడ్డి, మునగాల వెంకన్న, ఇందుర్తి రంగారెడ్డి, కొలపూడి రమేష్, దార శ్రీను, దార మాల్సుర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లు అందజేత





తలమడుగు జూన్ 03( నిజం చెపుతాం ప్రతినిధి): తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన చింతలపేల్లీ సరిత అనారోగ్యంతో హాస్పిటల్ ట్రీట్మెంట్ చేసుకోవడంతో వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 60 వేల చెక్కుని ఇవ్వడం జరిగింది అలాగే సఖీనాపూర్ గ్రామానికి చెందిన బత్తుల సూర్యప్రభ అనారోగ్యంతో హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేసుకోవడంతో వారి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 22,500 వేల రూపాయల చెక్కుని మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి గారు అందజేయడం జరిగింది గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది బాధిత కుటుంబాలకు కొంత ఆర్థికంగా భరోసా ఇస్తుందని ఈసందర్బంగా మంత్రి సీతక్క కు బోథ్ నియోజవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ అడే గజేందర్ లకు కృతజ్ఞతలు తెలియచేసినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కమలాకర్ వెంకన్న యాదవ్ మాజీ సర్పంచులు పునాజి మారుతి గణేష్ నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి కిష్టారెడ్డి సంతు గాజుల సాంబశివ పూర్ణచంద్ పోశెట్టి తిరుపతి ప్రపోల్ రెడ్డి నగేష్ శ్రీనివాస్ భూమన్న రావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 3 ( నిజం చెబుతాం )మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ బస్ స్టాప్ వద్ద హరీష్ రావు అభిమాని నవీన్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ల చైర్మెన్లు డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ , దుదిమేట్ల బాలరాజు, టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ హాబ్సిగూడ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 3 (నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని రౌండ్ బిల్డింగ్ వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబాల ముకుందమ్మ కుటుంబనికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందజేత...

పాలేరు, జూన్ 3 ( నిజం చెపుతావు న్యూస్ ) పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం చేగోమ్మ గ్రామానికి అంబాల ముకుందమ్మ భర్త శేషయ్య ఇటీవలే మృతిచెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా 10,000/- రూపాయలు అందచేయడం జరిగింది. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి అగ్రికల్చర్ మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ గారు మరియు మాజీ ఏఎంసి చైర్మన్ వాడిత్య సెట్ రామ్ నాయక్, మద్దినేని అశోక్, బత్తుల నాగేశ్వరరావు, కొండపర్తి కమలాకర్, మద్దినేని మోహన్ రావు, బొల్లికొండ శ్రీను,.అంబాల రామారావు, రెడ్డిమల్ల వెంకన్న, నర్ర కోటయ్య, బొల్లం నాగేష్, మొక్క వీరబాద్రం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అవతరణ దినోత్సవం ఉద్యమ నాయకులకు సన్మానం జేపీసీ సంస్థల చైర్మన్ నల్ల రాధాకృష్ణ






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల జూన్ 3 (నిజం చెపుతాం) నాచారం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాణ్ణి పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో పాల్గొన్న నాచారం నాయకులను సన్మానించడం జరిగింది. జేపీసీ సంస్థల వ్యవస్థాపకులు నల్లా రాధా కృష్ణ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. సన్మానం అందుకున్న వారిలో పచిమట్ల భాస్కర్ గౌడ్, ఎండీ ఆశు, రాజు గౌడ్, బిస కృష్ణ గౌడ్, ఎం ఆర్ పి ఎస్ అంజి, మధు ముదిరాజ్, కనుకుంట్ల విజయ్ కుమార్, గద్ద యుగేందర్ మల్కారీ అశోక్ బాబు . అతిధులుగా రాంకోటేశ్వర రావు, ప్రేమ్ కుమార్, కనకమేడల రాంబాబు, జేపీసీ సంపత్, టీచర్ అమరేందర్, పటేల్ కృష్ణ రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొల్లం చంద్ర మౌళి, రామ కృష్ణ రెడ్డి, నాగారం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం





## - పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు, జూన్ 3 ( నిజం చెపుతాం న్యూస్ ది. 3-6-2025 మంగళవారం ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం లో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని ఎదులాపురం మున్సిపాలిటీ మరియు ఖమ్మం రూరల్ మండలం నకు చెందిన 233 మందికి 73 లక్షల 10 వేల రూపాయల విలువ చేసే సి ఎం ఆర్ ఫ్ చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లా రెడ్డి, భూక్యా సురేష్ నాయక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ మరియు ఖమ్మం రూరల్ మండల నాయకులు,అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు గారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 03(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ట్రబుల్ షూటర్ సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, మోహిద్ ఖాన్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన యువ నాయకులు రహమాన్

**- శాలువాతో సన్మానించి ఫోటో బహుకరించిన యువ నాయకులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 3 ( నిజం చెపుతాం )సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన యువ నాయకుడు ఎండీ రహమాన్ . ఈ సందర్బంగా శాలువాతో సత్కరించి ఫోటో బహూకరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మమిడాల అనిల్, రాకేష్, చందు నాయక్,దేవేందర్, చింటు, రాజేష్, పవన్, రాహుల్, సాయి కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి అవగాహన సదస్సు (భూమి హక్కుల రికార్డు 2025)

**- ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 03(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని భాణపూర్ గ్రామం లో మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు,ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగ ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు



ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు రాష్టం లో ప్రతి ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు డిప్యూటీ తహసీల్దార్ రాజు పాటిల్,ఎంపీడీఓ,రమేష్ చౌహాన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, కిషన్ నాయక్, సర్దార్ నాయక్,రాములు,ఆల్కరీ దుర్గయ్య, సత్యగమ విఠల్,దత్తు, అడివప్ప, ఆల్కరీ శ్రీనివాస్,భాణపూర్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు విత్తనాలను పొలాలలో వేయడానికి తొందర పడొద్దు





**- ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 03(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులోని రైతు వేదికలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తెచ్చి రైతులకు అందలనే ఉద్దేశంలో భాగంగా మంగళవారం రోజు రైతులకు విత్తనాలను అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని రైతులకు సబ్సిడీ ద్వారా విత్తనాలను, స్పేయర్లను,స్పింకర్లాను, రోటోవేటర్లను, సబ్సిడీ ద్వార అందిస్తామని అన్నారు,రైతులు విత్తనాలను పొలాలలో వేయడానికి తొందరా పడొద్దని వర్షాలు మంచిగా కురిసిన తర్వాత భూమి మంచిగా తడిసిన తరువాత విత్తనాలను పొలాలలో వేయాలని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ ఏడి నూతన్ కుమార్,మండల ఏఓ,గ్రామాల ఏఇఓ లు,వ్యవసాయ సైంటిస్టు లు,రమేష్ చౌహాన్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,నెహ్రూ నాయక్,సర్దార్ నాయక్,కిషన్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, సాయిల్ ఎస్సి సేల్ నాయకులు,శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు .

# పలుమార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 03(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండల పరిధిలోని అబ్బెంద గ్రామ శివారులో 11 కేవి విద్యుత్ స్థంభాలు నేలకొరాగడంతో, విద్యుత్ తీగలు ఉన్న చేనులో కనీసం దుక్కి చేయలేని పరిస్థితి ఏర్పడిన, ప్రజలు ఎన్నిసార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదు. అందువల్ల గ్రామస్థులతో కలిసి విద్యుత్ శాఖ ఏఈ గారికి సమస్యలను రేపటిలోగ పరిష్కరించాలని మంగళవారం నారాయణఖేడ్ విద్యుత్ కార్యాలయం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేనియడల విద్యుత్ శాఖ ఆఫీసు ముందు గ్రామస్థులతో రిలే నిరాహారదీక్ష చేస్తానని హెచ్చరించడం జరిగింది. మాజీ సర్పంచ్ సుదర్శన్ రావ్ తో పాటు శివరాయ, రాములు, సంజీవ్ కుమార్, ధోండి.లక్ష్మణ్, తుకారాం, బాబుశెట్టి, లక్ష్మయ్య,



కాళిదాసు చారి ఉన్నారు.

# వర్షాకాలం ప్రజారోగ్యము పారిశుద్ధ్యం పై ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్






**- డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జాన్ 3 ( నిజం చెపుతాం)జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు రాబోవు వర్షాకాలం యందు ప్రజారోగ్యము పారిశుద్ధ్య విషయమై ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకొని జిహెచ్ఎంసి అన్ని సర్కిల్ ల యందు ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించినందున, అందులో భాగంగా మంగళవారం ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్ యందు కార్యక్రమాన్ని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా విశాసత్ ఇన్క్లేవ్, నార్త్ కళ్యాణ్ పురి, సీతారాం కాలనీ , ప్రశాంతి నగర్, జావీద్ నగర్ ,న్యూ రాంనగర్ మొదలగు కాలనీల యందు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీల రోడ్లను ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్ పారిశుద్ధ్య విభాగం డి ఈ చందన చౌహాన్ ఎస్ ఎఫ్ ఏ లు జవాన్లు పారిశుద్ధ్య సిబ్బంది ఎంటమాలజీ విభాగము నుండి ఏ ఈ నరేష్ రెడ్డి వారి సిబ్బంది పాల్గొని దోమల నివారణకై మందులు స్ప్రే చేశారు పాల్గొన్నారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజలు వారి ఇంటి నుండి వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా జిహెచ్ఎంసి స్వచ్ఛ ఆటో వారికి అందించాలని ఎక్కడపడితే అక్కడ పడవేయడం వలన వర్షాకాలంలో నాళాలు మోరీలు చెత్తతో నిండిపోవడం వలన వర్షం నీరు కాలనీలలో నిలిచిపోయి దుర్వాసన ప్రాణాంతకమైన అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఈ సూచనలను పాటించాలని ఇంటి ప్రాంగణంలో చుట్టుపక్కల నీరు నిరువకుండా అందువల్ల దోమలు అభివృద్ధి చెందకుండా మన వంతు బాధ్యతగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ పెద్దలు బన్నాల ప్రవీణ్ ముదిరాజు జిహెచ్ఎంసి చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ కు కాలనీల నుండి వారి వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు .

# కాలబైరవ స్వామి ఆలయంలో అష్టమి విశేష పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జాన్ 3 (నిజం చెపుతాం) ఉప్పల్ భగయత్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయం నందు మంగళవారం అష్టమి సందర్భంగా ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆధ్వర్యంలో విశేష అభిషేకలు జరిగాయి గిరి మహారాజు స్వామి శక్తిపీఠం చిన్న



బాలయోగి స్వామి కాశీ నివాసం నుండి స్వామివారిని వచ్చి దర్శించుకున్నారు, కోట ఉషారాణి బాలకృష్ణ రావు పంతులు ఆధ్వర్యంలో అష్టమి ప్రత్యేక విశేష హెూమలు జరిగాయి, మన్సురాబాద్ వాస్తవ్యులు తారక్ అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచ మీది శివయ్య షామీర్పేట వినోద్ రెడ్డి కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ రమాకాంత్ రెడ్డి బొమ్మల సుధాకర్ ఈగ సంతోష్ ముదిరాజ్ పూజల ప్రభాకర్,రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి చింతల నరసింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఝురాసంఘం ఆలయ బోర్డ్ సభ్యునికి ఎమ్మెల్యే సన్మానం

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 03(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి మొదటిసారిగా ఝురాసంఘం బోర్డ్ సభ్యులుగా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ సభ్యులు తుర్కపల్లి ఈశ్వరప్ప మాజీ సర్పంచ్ గారికి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి.పాల్గొని నూతన సభ్యులు గారికి అభినందనలు తెలియజేశారు.వారితో విట్టల్ రావు పాటిల్. పరశురాం. కాషాప్ప మాజీ సర్పంచ్ లు. రమేష్ చౌహాన్.మాజీ ఎంపీపీ.పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ .అశోక్.మోహన్ రెడ్డి .బీ రాజు. రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు .



# నిజాంసాగర్ బ్యాగ్ వాటర్లో లభ్యమైన ముగ్గురు యువకులు

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం (నిజం చెపుతాం) జూన్03 సోమవారం రోజున పలువురు యువకులతో కలిసి క్రికెట్ ఆడడానికి వెళ్ళినారు ఎండ వేడికి అందరూ కలిసి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి సరదాగా స్నానానికి వెళ్లి నారు అందులో ముగ్గురు యువకులు గల్లంతయినట్టు నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ తెలిపినారు మరియు మంగళవారం రోజున ముగ్గురు యువకులను వెలికిదీసి ఎల్లారెడ్డి ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించినారు బాన్సువాడ సిఐ తెలిపిన ప్రకారం సోమార్పేట్ గ్రామానికి చెందిన



బెస్త హర్షవర్ధన్17 నవీన్ 25 మధుకర్ గౌడ్ 18 సంవత్సరంలుగా గుర్తించారు మధుకర్ గౌడ్ సన్నపు కిషన్ గౌడకొన్ని సంవత్సరాల క్రితం ఎల్లారెడ్డిలో ఉండిపోయారు మరియు కిషన్ గౌడ్ నర్సింగ్ రావు పెల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు నర్సింగ్ రావు పల్లి లో మధుకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సింగరావు పల్లికి తెచ్చినారు దహన సంస్కారాలు చేశారు కిషన్ గౌడ్ కుమారుడు మరణించడంతో నర్సింగరావుపల్లి గ్రామస్తులు కన్నీటిలతో మునిగి తేలినారు

# నిద్ర మత్తులో డ్రైవర్...

శేరిలింగంపల్లి, మే 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి హెచ్ సి యు యూనివర్సిటీ క్యాంపస్ ఎదురుగా ఉదయం 6.30 నిమిషాలకు సిమెంట్ కాంక్రీట్ లారీ టీజీ (29టి 2708 ) అతివేగంతో అజాగ్రత్తగా నిద్ర మత్తు లో డ్రైవింగ్ చేస్తూ రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్ను అతి వేగంతో ఘోరంగా ఢీకొట్టడం జరిగింది. అదృష్టవ సాతు ఎదురుగా ఎటువంటి వానలు రాకపోవడంతో ఎవరికి ఇబంది కాలేవు. వెంటనే ఆ ఘటనా స్థలానికి సమాచారం తెలుసుకున్న పోలీసులు చేరుకుని డిజాస్టర్ వాహనం సాయంతో యాక్సిడెంట్ అయిన లారీని పక్కకు జరిపి, రోడ్డుపై నిలిచినా ట్రాఫిక్ క్లియర్ చేయడం




జరిగింది. ఘటనలో లారీ డ్రైవర్ కు ఎలాంటి ప్రమాదం జరగలేదు ఈ లారీ డ్రైవర్ పేరు జయప్రకాశ్ లారీ ఓనర్ మహేందర్ రెడ్డి. పేరున్న కంపెనీ వాహనాలు వాళ్ల బిజినెస్ కోసం రాత్రి పగలు కష్టపడుతూ డ్రైవర్లను నిద్రమత్తులో పంపడం ఎంతవరకు సమర్ధమని ఇక్కడ ఉన్న స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం సమయంలో స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు వెళ్లే సమయం కాబట్టి కొంచెం పోలీసులు ప్రభుత్వం చర్య తీసుకుని ఇటువంటిది ఇంకెక్కడ జరగకుండా చూసుకోవాలని స్థానికులు పోలీస్ని కోరారు. ఇటువంటి వాహనాలను వెంటనే సీజ్ చేసి అదుపులోకి తీసుకోవాలని పోలీస్ వాళ్ళని కోరుతున్నాము.

## పుట్టినరోజు వేడుకకు హాజరైన బిజెపి నాయకుడు



జడ్చర్ల మే 3 (నిజం చెవృతాం)దేవరకద్ర నియోజకవర్గం వడ్డేమాన్ గ్రామానికి చెందిన మహేష్ దంపతుల కుమారుడు జన్మదిన వేడుకకు హాజరైన దేవరకద్ర నియోజకవర్గం మాజీ బిజెపి అసెంబ్లీ సంఘటన మంత్రి వినయ్ కుమార్ కార్యకర్తలతో కలిసి వేడుకకు హాజరై మహేష్ తనయుడిని ఆశీర్వదించి ఆదిత్యం స్వీకరించారు ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్ తో పాటు పలువురు బిజెపి కార్యకర్తలు ఈశ్వర్ పవన్ వినమ్ కిట్టు నాని పాల్గొనడం జరిగింది

## బార్కో మరియు ప్రసాద్ సంస్థలు భారతదేశంలో ప్రప్రథమంగా ఆవిష్కరిస్తున్న హెచ్ డి అర్ ప్రొజెక్షన్ కలర్ గ్రేడింగ్ సదుపాయం

శేరిలింగంపల్లి, మే 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – లేజర్ సినిమాలో ప్రపంచ అగ్రగామి సంస్థ అయిన బర్కో మీడియా, వినోదరంగాలలో అగ్రగామి సంస్థ అయిన ప్రసాద్ ఫిల్మ్ లాబ్స్, నేడు భారతదేశపు మొట్టమొదటి హెచ్ డి అర్ బార్కో కలర్ గ్రేడింగ్ సౌకర్యాన్ని ఆవిష్కరించనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ భాగస్వామ్యం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ను కొత్తమెరుగులతో తీర్చిదిద్దుతుందనీ ఒక ప్రకటన లో తెలిపారు. అంతేకాక నైపుణ్యతతో కూడిన హెచ్ డి అర్ కంటెంట్ ను విస్తరింపజేస్తుందనీ, సినీ ప్రపంచంలో నూతన అన్వేషణ, శ్రేష్టత దిశగా ఈ రెండు సంస్థలు అంకితభావంతో సవలందించనున్నాయి. పోస్ట్–ప్రొడక్షన్లో మార్గదర్శక పురోగతుల వారసత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న ప్రసాద్ సంస్థ యొక్క కటింగ్ ఎడ్జ్ గ్రేడింగ్ సూట్ బర్కో యొక్క హెచ్ డి అర్ లైటస్టీరింగ్ టెక్నాలజీ టూల్కిట్, బర్కో హెచ్ డి అర్ లైటబాక్స్ అండ్ బర్కో ఎల్ ఎస్ 4–పి హెచ్ డి అర్ లైటస్టీరింగ్ ప్రొజెక్టర్ పరిజ్ఞానంతో కూడిన టూల్ కిట్ ద్వారా శక్తిని పొంది పనిచేస్తుందన్నారు. నిరాటంకమైన గ్రేడింగ్ ప్రాసెస్ నాణ్యతాపరమైన నియంత్రణను అనుమతించి చిత్రనిర్మాత దృష్టి పోస్ట్ ప్రొడక్షన్ లోనే జీవం పోసుకునేలా, సినిమా థియేటర్లలో సరిగ్గా తెరపై ప్రదర్శించబడేలా చేస్తుందన్నారు. ఈ రెండు సంస్థల భాగస్వామ్యంతో చిత్ర నిర్మాణంలో ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత నిపుణుల సహకారం ద్వారా, బర్కో యొక్క హెచ్ డి అర్. రంగుల ఖచ్చితత్వం, అద్భుతమైన దృశ్యమాన కథలను ఆవిష్కరించడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రసాద్ సంస్థలో మా వారసత్వం ఎల్లప్పుడూ చలనచిత్ర నవీన సాంకేతికత నైపుణ్యాలను అందిపుచ్చుకోవటంలో ముందుంటుందనీ, బార్కో లేజర్ ప్రొజెక్షన్ కలర్ గ్రేడింగ్ సదుపాయంతో భారతదేశంలో మొట్టమొదటి హెచ్ డి అర్ ను పరిచయం చేయడం వల్ల చిత్రనిర్మాతలు వారి కళాత్మక దృష్టిని అత్యంత ఖచ్చితత్వంతో సాధించడానికి మేము అత్యుత్తమ ఇన్ గ్లాస్ అంతర్గత మౌలిక సదుపాయాలను అందిస్తున్నామనీ తెలిపారు. బర్కో తో మా భాగస్వామ్యం అత్యాధునిక పరిష్కారాలతో పోస్ట్–ప్రొడక్షన్ ముందుకు నడిపిస్తూనే ఉంటామని భరోసా ఇస్తున్నామనీ, ఇప్పటికే జరుగుతున్న ప్రధాన ప్రాజెక్టుల ప్రారంభ సమయంలో ఎదురైన అనుభవాలు, బలమైన శ్రేణి ఈ పురోగతికి సంబంధించిన ఆవశ్యకతలు గురించి సమగ్రంగాతెలియజేస్తాయనీ ప్రసాద్ ఫిల్మ్ లాబ్స్ సి టి ఓ అభిషేక్ ప్రసాద్ అక్కినేని తెలిపారు. ప్రసాద్ పోస్ట్ ప్రొడక్షన్ స్టూడియో ప్రారంభించడం వల్ల ఈ ప్రాంతంలో బార్కో సినిమా వేగంగా విస్తరిస్తోందనీ, వచ్చే ఐదేళ్లలో బర్కో యొక్క 80 కొత్త




హెచ్ డి అర్ చలనచిత్రాలు మార్కెట్లో ప్రవేశపెట్టేందుకు క్యూబ్, టిడిఐ తో కొత్త భాగస్వామ్యాల ద్వారా భారతదేశంలో వృద్ధి పటిష్టంగా ఉంటోందన్నారు. భారతదేశంలోని విస్తారమైన చలనచిత్ర వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన ఓ అగ్రగామి సంస్థగా ఉ న్న ప్రసాద్ ఫిల్మ్ లాబ్స్ మా భాగస్వామ్యం ద్వారా, అద్భుతమైన సినిమాను అందరికీ అందుబాటులో ఉంచాలనే మా లక్ష్యాన్ని నెరవేర్చడానికి మేము మరొక అర్ధవంతమైన ముందడుగు వేస్తామని బర్కో సినిమా యొక్క ఈవీపీ. జర్విన్ దామ్బెర్గ్ అన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

### - తాహసిలార్ వినయ్ సాగిర్..



మాడ్గుల జూన్ 03(నిజం చెపుతాం): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మొదటిరోజు సుద్ధపల్లి,గిరి కొత్తపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్టు తాహసిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. ఈ సందర్భంగా సుద్ద పల్లిలో తాహసిల్దార్ వినయ్ సాగర్,గిరి కొత్తపల్లిలో డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి దరఖాస్తుల స్వీకరించగా రెండు గ్రామాలలో 17 దరఖాస్తులు వచ్చినట్టు తాహా సిల్దార్ వినయ్ సాగర్ చెప్పారు. ఈ సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను జిల్లాస్థాయి అధికారులకు పంపి సమస్య పరిష్కరించనున్నట్లు ఆయన చెప్పారు.

## అండర్ పాస్ బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తారా లేదా ?

### - బిఆర్ఎస్ నేత రవికుమార్ యాదవ్ డిమాండ్.

శేరిలింగంపల్లి, మే 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – పాపిరెడ్డికాలాని చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిండిన వర్షపు నీటిని పర్యవేక్షించిన బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రవి యాదవ్ పర్యవేక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శేరిలింగంపల్లి 106 డివిజన్ లో సకల సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్న మీసాలకు సంపంగి నూనె రాసుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కార్పోరేటర్ కొమ్ముకై చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిన తొలగించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ తో పాటు డిప్యూటీ కమిషనర్ వ్యవహారం ప్రజలకు నచ్చడం లేదని తెలుస్తోంద న్నారు, ఆరంభ టౌన్షిప్ లో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ పలు అందులో కాలువ తీసి గోపి చెరువు తూముని మూసివేశాడని తెలిపారు, గోపీ చెరువును మినీ ట్యాంకుబండ్ గా మారుస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీ ట్యాంక్ బండ్ డబ్బులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నాడని దుయ్యబట్టారు, రాజీవ్ గృహకల్పలో కనీసం వాహనాల పార్కింగ్ లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టడంతో వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రి సమయాలలో గంజాయి మత్తు తాగే కొంతమంది యువకులు రాత్రి రెండు మూడు గంటల సమయంలో రోడ్లపై తిరుగుతున్న పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబడ్డారు, సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రవి యాదవ్ సొంత ఖర్చులతో తక్షణమే చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని ఆయిల్ ఇంజన్ల ద్వారా తొలగించడానికి పంపులు ఫిట్టింగ్ చేసి సిద్ధం చేశారు, దీంతో ఉద్యోగస్తులకు వాహన యజమానులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని పేర్కొన్నారు, ఇక్కడ ఖాళీ స్థలాలు కనబడితే అక్కడ కార్పొరేటర్ ఉదయం నాస్టా మధ్యాహ్నం



భోజనం రాత్రిపూట ఫుల్ భోజనం లాగా భూములను తింటున్నాడని వ్యాఖ్యానించారు, ఇందులో కొంతమంది మహిళలు ఉన్నట్లు రవి కుమార్ దృష్టికి వచ్చిందని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు, ఈ కార్యక్రమంలో రవికుమార్ యాదవ్ తో పాటు పార్టీ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన గాంధీ నగర్ వాసులు...




గండిపేట్, జూన్ 3 (నిజం చెపుతాం): గత కొంతకాలంగా మంచినీటి సరఫరా లో డ్రైనేజ్ మురికి నీరు రావడంతో జలమండలి అధికారులు మరమ్మతులు చేపట్టారు. అయితే అక్కడ జరిగిన మరమ్మతుల పనులు రోడ్డు ఎత్తుపల్లాలు కావడంతో స్థానిక ప్రజలకు అసౌకర్యంగా ఉ ండడంతో జలమండలి అధికారి మేనేజర్ రమేష్ రోడ్డుపై మట్టి ని పోసీ రోడ్డును సమాంతరంగా చేపట్టారు. దీంతో వాహనదారులు సునాయాసంగా వెళుతున్నారు. ఈ క్రమంలో నీటి సరఫరా లో మంచిగా రావడంతో జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శీను నాయక్, లంగర్ హౌస్ మేనేజర్ రమేష్, లైన్మెన్ బలరాం తోపాటు సిబ్బందికి స్థానికులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దేశానికి ఆదర్శంగా ప్రభుత్వ రూపొందించిన భూ భారతి చట్టం నిలుస్తుందని.

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, మే 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – భూ భారతి చట్టంపై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోగల జిహెచ్ఎంసీ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి మండల్ తహసీల్దార్ మరియు డిప్యూటీ కలెక్టర్ మోంకా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పీఎసీ ఛైర్మెన్ అరేఖపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ గ్రామనా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారని ప్రతిఒక్కరూ క్షేత్రస్థాయిలో వారికి ఉన్నటువంటి సమస్యను సంబంధిత అధికారులకు తెలిపినట్లైతే సమస్యను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టం రూపొందించారని, ముఖ్య ఉద్దేశమని తెలిపారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టాన్ని ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రాజకీయాలకతీతంగా అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్ర రెడ్డి, రెవెన్యూ డిపార్ట్మెంట్ స్టాఫ్, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, దేవులపల్లి శ్రీకాంత్, నర్సింహా, శ్రీనివాస్ నాయక్, మహేందర్ సింగ్, సాయి తదితర డివిజన్ల నాయకులు, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.






## భూ భారతి రెవెన్యూ సదస్సు




### - మూడవ విడత కు ఇచ్చోడ మండలం అడేగామా(కే) గ్రామంలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఇచ్చోడ జూన్ 03,(నిజం చెపుతాం న్యూస్)ఇచ్చోడ మండలం కేంద్రంలోని భూ భారతి రెవెన్యూ సదస్సు విజయవంతం చేయాలని తహసిల్దార్ సత్యనారాయణ రావు కోరారు. ఆడేగామా(కే ) గ్రామన్నీ జిల్లా కలెక్టర్ రాజర్ష షా మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే భూ సమస్యను పరిష్కరిస్తానన్నారు. రేపటి నుండి అన్ని గ్రామ పంచాయతీలు భూభారతి కార్యక్రమాలను నిర్వహించుకోవాలని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీ సుజాత, సర్పంచ్, ఉప సర్పంచ్ భాస్కర్ గ్రామ పెద్దలు, గ్రామ వార్డ్ మెంబర్స్, గ్రామ ప్రజలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధ్య కళ ప్రదర్శన కై మ్యూజియం ఏర్పాటుకు ఉస్మానియా లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ జూన్ 3 (నిజం చెప్తాం) ఆచార్య తిరుమల రావు గారి అధ్య కళ ప్రాజెక్టు కు భవన వసతి ని కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, సంబధిత అధికారులకు ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో అధ్య కళ ప్రదర్శన కు భవన వసతి కల్పించాలి అని ఆదేశాలు జారీచేసింది, ఈ నేపద్యంలో యూనివర్సిటీ లో అధ్య కళ మ్యూజియం వసతి కల్పించడం మీద సందేహాలు, అభ్యంతరాలు వ్యక్తం చేయడం, కొందరు భౌ తికంగా అడ్డుకోవడం లాంటివి చేస్తున్నారు, దీనికి అపోహలు, అపర్ధాలే కారణమని తెలియడం తో తగిన వివరణ తో పాటు అవగాహన కల్పించాలని భావిస్తున్నాము, భవన వసతి ఆలస్యం అయ్యే కొద్ది జాతి యొక్క సాంకృతిక సంపదను కోల్పోతాము అని చెప్పుకొచ్చారు, అవి ఆదివాసులు, అట్టడుగు శ్రేణివారు తమ జీవనాధారం కోసం రూపొందించుకున్న సాధనాలు, అమూల్య సంస్కృతి నిధులు, ఇంకా మారుమూల ప్రాంతాల్లో వినియోగం లో వుంటు అంతరించి పోతున్న అవశేష చరిత్ర, ఇవన్నీ అనేక సమూహాలకు, ప్రాంతాలకు, కులాల వారికి చెందినవి




ఆయన సేకరించిన పురాఖండికల సంఖ్య 5000 ల వరకు ఉంటాయి, కొన్ని రాష్ట్రపతి భవన్ లో "జన్ జాతి దర్పణ్" పేరుతో ప్రదర్శన లో ఉంచారు, మ్యూజియం స్థాపించాలి అంటే చాలా అంగులు,ఖర్చు, సొంత వసతి, నిధులు, నిరంతరం నడిచే విధంగా ఆదాయ వనరులు ఉండాలి, కాబట్టి ప్రభుత్వం చేయుతనిస్తే ఇదొక సందర్శన స్థలం గా మారుతుంది అని పేర్కొన్నారు ఈ సమావేశం లో కె శ్రీనివాస్ సీనియర్ ఎడిటర్, కోదండ రామిరెడ్డి, కె రామచంద్రమూర్తి, కొండవీటి సత్యవతి భూమికసంపదకులు పాల్గొన్నారుజి

# నాణ్యమైన విత్తనం... రైతన్నకు నేస్తం



వేములవాడ జూన్ 3 (నిజం చెపుతాం) వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో మరియువేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో జూన్ 3న రైతులతో రైతువేదిక కార్యాలయం వద్ద నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి మరియు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలు. వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చు. అనంతరం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. రైతులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి, ఏఎంసీ ఛైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఏఎంసీ డైరెక్టర్ ఖమ్మం గణేష్ , విద్యాసాగర్, పరశురాం వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, జి.సాయికిరణ్ మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం డి.ఇనామిల్, డి. రాజు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి 5001/- రూపాయలు, పట్టుచీర,25కిలోల బియ్యం అందజేత

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ జూన్ 3(నిజం చెపుతాం)వేములవాడ పట్టణానికి చెందిన కీ.శే.యామ పోచయ్య అనిత దంపతుల కుమార్తె చి.ల.సౌ.శ్రీలేఖ వివాహం ఈనెల 4న జరుగనుంది. అమ్మాయి పెళ్లి అంటే ఎంతోఖర్చుతో కూడుకున్న విషయం. అమ్మాయిపెళ్లికి మీవంతు సహకారం అందించండి అని అమ్మాయి నానమ్మ యామ లస్మవ్వ కోరడంతో ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో పోస్టు చేయడం తో దాతలు స్పందించి నగదు 3698/- రూపాయలు అందించ డంతో ట్రస్టు ద్వారా మరికొంత కలిపి 5001/-రూపాయలు పట్టుచీర 25కిలోల బియ్యం పెళ్లికూతురు యామ శ్రీలేఖకు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, పాత సంతోష్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, గొండ ప్రసాద్, పొలాస శ్రీనివాస్, ఉప్పుల చందన్ లహరి దంపతులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం వనపర్తి పట్టణంలోని పానుగల్ రోడ్డులో గల 22, 23 వార్డుల లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రోడ్డు విస్తరణలో నివాసాలను కోల్పోతున్న బాధిత కుటుంబాలను నేరుగా కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వనపర్తి ఆర్డిఓ ఎమ్మార్వో ,మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బందితో బాధితులను కలిసిన ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలోనే బాధితులకు కావలసిన వివరాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పార్టీ పాలనలో రోడ్ల విస్తరణకు అంకురార్పణ చేశారని నాడు ఎన్నో హామీలను గుప్పించి అడుగడుగునా తమను మోసం చేసి పోయారని ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారి గోడును వెళ్ళబోతున్నారు.బాధితుల నష్టాన్ని బట్టి కావలసిన పరిహారాన్ని అందించాలని వారు కోరారు.ఇప్పటికే కొంతమందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అవి ఉపయోగానికి పనికి రాకుండా ఉన్నాయని...వాటిని సరిచేసి ఇవ్వాలని, అదేవిధంగా వృద్ధులైన తమకు సెకండ్ ఫ్లోర్ థర్డ్ ఫ్లోర్లలో ఇండ్లను కేటాయిస్తే వెళ్లలేకపోతున్నామని వారు వాపోయారు.తమకు అనుకూలమైన చోట ఇప్పించాలని వారుకు ఎమ్మెల్యేను కోరారు.బాధితుల నుంచి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందిస్తూ రోడ్డు వెడల్పు చేయడం తప్పనిసరి అనీ... దానికి అందరూ సహకరించాలని రోడ్డు వెడల్పులో ఇండ్లను కోల్పోతున్న ప్రతి ఒక్కరికి వారి వారి నష్టానికి తగినట్లుగా తగిన సహాయ సహకారాలు అందజేస్తామని వారికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో వనపర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

శేరిలింగంపల్లి, మే 03 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు. ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం. శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్





కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక పర్యవేక్షణ**
**- దగ్గరుండి పనులు, కోడెల ఆరోగ్య పరిస్థితి పరిశీలన**
**- పశు వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు ద్వారా చికిత్సలు**
**- గోశాల పరిసరాలు మొరంతో చదును**
**- జీవాలకు మెరుగైన దాణా, పచ్చిగడ్డి ఇచ్చేలా ప్రణాళిక**





వేములవాడ, జూన్ 03(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో అకాల వర్షాలు, అనారోగ్య కారణాలు, పరిమితికి మించి ఉండడంతో పలు కోడెలు మృతి చెందగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెంటనే స్పందించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను ఆకస్మికంగా ఇప్పటికే పలుమార్లు తనిఖీ చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెల సంరక్షణకు పకడ్బందీగా అన్ని చర్యలు కలెక్టర్ తీసుకుంటున్నారు.పక్కా ప్రణాళిక ప్రకారం అన్ని పనులు చేయిస్తున్నారు. గోశాల ఆవరణలో గుంతలు పడిన చోట, బురద, మిగతా స్థలాల్లో మొరం పోయించి, చదును చేయించారు. పా3రిశుధ్య పనులు చేయించి, పనులను స్వయంగా పరిశీలించి గోశాల ఆవరణను శుభ్రం చేయించారు.కోడెలకు మెరుగైన దాణా, పచ్చి గడ్డి అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి, త్వరగా అందేలా ఏర్పాట్లు చేశారు. 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారు. పచ్చి గడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేశారు.

# కరాటే ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది....

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)కరాటే విద్యార్థుల్లో,యువతలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.శ్రీరంగాపురం పోలీస్టేషన్లో హోంగార్డ్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు పెబ్బేరు పట్టణ కేంద్రంలో కరాటే శిక్షణా శిబిరాన్ని నిర్వహించి స్థానిక విద్యార్థినీ విద్యార్థులకు కరాటేను నేర్పించారు. తను నేర్పించిన శిక్షణ శిబిరం కరాటేలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు వారి వారి స్థాయికి తగ్గట్లుగా మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కరాటే విద్యార్థులకు బెల్టుల, సర్టిఫికెట్స్ అందజేసారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ... కరాటే సాధన చేయడంవల్ల విద్యార్థి యొక్క నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని వారి జీవనవిధానం పనితీరు పట్టుదలను పెంచుతాయని. కరాటే బెల్ట్ ప్రదానం ఒక ప్రేరణగా పనిచేస్తుందన్నారు. కరాటే శిక్షణ ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది ఇది ఒక వ్యక్తిలో ధైర్యం ఆత్మవిశ్వాసం మరియు నమ్మకాన్ని పెంచుతుందని కరాటే మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచగలవని తెలియజేసారు. కరాటే శిక్షణ పొందడం ద్వారా లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన ధైర్యాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. భయాన్ని నిరాశను తగ్గిస్తుందని సవాళ్ళను ఎదుర్కోవడానికి కావలసిన ధైర్యాన్ని కరాటే పెంచుతుందని వారు తెలియజేశారు. మానసిక దృఢత్వం పొందవచ్చు శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు మనసును ప్రశాంతంగా ఒత్తిడిని ఆందోళనను తగ్గించుకోవడానికి కరాటే తోడ్పడుతుందని వారు ఈ సమావేశంలో పేర్కొన్నారు. ఈ బెల్టులు కరాటేలో వారి స్థాయిని సూచిస్తాయని భవిష్యత్తుకు ప్రేరణనిస్తాయని ఈ కార్యక్రమం మా పోలీస్ డిపార్ట్ మెంట్ నుండు జరగడం గర్వంగా ఉందని కరాటే శిక్షణ ఇచ్చిన హోంగార్డ్ శ్రీనివాసులును ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విధంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కరాటే ఉచితశిక్షణ విద్యార్థిని విద్యార్థులకు నేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, క్లూస్ టీం ఎస్సై, రవి సాగర్, శిక్షణ ఎస్సైలు, వేణుగోపాల్, దివ్యా, హోంగార్డ్ శ్రీనివాసులు పోలీస్ సిబ్బంది కరాటే శిక్షణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో అత్యాధునిక యంత్రాలు





**- పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ సెక్రెటరీ డి.ఎస్ చౌహాన్వనపర్తి జిల్లాలో పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి పానగల్ మండలంలోని వెంగళాయ పల్లి, తెల్లరాళ్ళ పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మీడియా తో మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ఒకసారి కొనుగోలు కేంద్రానికి చేరుకున్న తర్వాత పూర్తి బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు. తెలంగాణ చరిత్రలో తొలిసారి నాణ్యమైన వడ్లు సేకరించేందుకు వ్యాక్యూం పాడి క్లీనర్లు కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. యంత్రాల ద్వారా చెత్త, తాలు, మట్టిని వేరు చేసి నాణ్యమైన వడ్లు వస్తుందని, తేమ శాతం సైతం తగ్గిస్తుందన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం రైతులకు అండగా ఉండి మొత్తం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన వడ్లు మిల్లులకు ఇస్తే ఒక్క గ్రాము తరుగు చేస్తే తనకు ఫిర్యాదు చేయాలని రైతులకు భరోసా కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట ఉన్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- జి.ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి వి.రజని ఆదేశానుసారం నాగవరం రైతు వేదిక ప్రాంగణంలో ఖరీఫ్ సీజన్ కు గాను నూతన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి. ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ పాల్గొని , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , రైతులకు నాణ్యత ప్రమాణాలు కలిగిన విత్తనాల ను అమ్మాలని, అదే విధంగా భూ తగాదాలు,రైతు సాగు చట్టాల ను వినియోగించుకోవాల ని సూచించారు. పేద రైతులు ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అందుకు టోల్ ఫ్రీ: 15100 కు కోరారు. కార్యక్రమంలో భాగంగా అగ్రికల్చర్ అధికారి కురుమయ్య , వ్యవసాయ శాస్త్రవేత్త భరత్ భూషణ్ రావు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో సందడి చేసిన సినీ హీరోలు



మచిలీపట్నం, జూన్ 3,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో జరిగిన 2 కె రన్ లో ప్రముఖ సినీ నటులు నారా రోహిత్,మంచు మనోజ్ లు సందడి చేసారు.ఈ నెల 5 నుండి మంగినపూడి బీచ్ లో ప్రారంభం కానున్న బీచ్ ఫెస్టివల్ పురస్కరించుకొని పట్టణంలో 2కె రన్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కోనేరు సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు.మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్స్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.కాగా 2 కె రన్ ను రాష్ట్ర మంత్రి కొల్లురవీంద్ర జెండా ఊపి ప్రారంభించారు.బందరు పార్లమెంట్ సభ్యులు బాల శౌరి,ఆర్టీసి రాష్ట్ర చైర్మన్ కొనకళ్ళ నారాయణ,జిల్లా కలెక్టర్ డి. కె.బాలాజీ, ఎస్.పి.గంగాధర్.జనసేన పార్టీ నాయకులు బండి రామకృష్ణ,టిడిపి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్,మహమ్మద్ ఇలియాస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.కాగా ఈ 2కె రాన్ కోనేరు సెంటర్ నుండి లక్ష్మి టాకీస్ సెంటర్ వరకు నిర్వహించారు.పట్టణ ప్రముఖులు కూటమి నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా , ఉల్లాసంగా పాల్గొన్నారు.

# ముగిసిన వేదాంత పండిత సభలు



మచిలీపట్నం, జూన్ 3,నిజం న్యూస్,కృష్ణా జిల్లా బ్యూరో.మచిలీపట్నంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న వేదాంత పండిత సభలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా స్వామీజీలు శ్రీ వెంకాటాచార్య స్వామి, ఎ.సింగారాచార్య స్వామి,శ్రీ రంగనాథ స్వామి లు వివిధ అంశాలపై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.శ్రీమన్నారాయణ,ఓం నమః శివాయ మంత్రాలు సృష్టిలోనే ఎంతో గొప్పవని అన్నారు.భక్తులు కోరగానే ప్రత్యక్షుడు అయ్యే దైవాంశాలు అని చెప్పారు.మనం భక్తి భావనతో ఉంటె వెలుగు దారిలో నడిచే మార్గం కనపడుతుందని అన్నారు.అలాగే నాస్తిక వాదం తో ఉంటె చీకటి భావాలు కలిగిన వ్యక్తులుగా మారుతారని చెప్పారు.చీకటి దారిలో నడిచే సంకల్పాలు కావాలా లేక వెలుగు దారుల్లో నడిచే సంకల్పాలు కావాలా అన్నది మానవుడు నిర్ణయించుకోవాలని సూచించారు.ప్రతి మానవుడికి కోరికలు నిరంతరం పుడుతూనే వుంటాయని,అందుకు కారణం వారిలో ఉండే అసంపూర్ణ మైన సంతృప్తి వుండటమే అని వివరించారు.నిరంతరము భగవంతుడిని స్మరించిన వారికి మాత్రమే మోక్షం కలిగే అవకాశం వుంటుందని,మితి మీరిన కోరికలు పెరిగితే పతనం అవ్వటం తప్పదని హెచ్చరించారు.సృష్టిలోని పంచ భూతాలను భక్తితో పూజించి నప్పుడు మాత్రమే మానవుడి జీవితంలో కొరికలపై నియంత్రణ ఏర్పడదని స్పష్టం చేశారు.అవతారాలు ఎన్ని వున్నా ప్రతి అవతారంలోను కూడా శ్రీ మహావిష్ణువు తనను పూజించిన వారిని,తనని నమ్ముకున్న వారిని కాపాడిన సందర్భాలు అనేకం అని గుర్తు చేశారు.కావున భక్తులు నిరంతరం భక్తి భావనతో భగవంతుడిని ప్రార్థిస్తూ వుండాలని తెలిపారు.పండిత సభలు ఏర్పాటు చేయటం వల్ల హైందవ సాంప్రదాయంలో దాగివున్న ఎన్నో విషయాలు ప్రజలకు తెలిసే అవకాశం ఉందని అభినందించారు.ఈసందర్భంగా యతి రాజ భవనం కార్యదర్శి దోరడ్ల హేమ ప్రకాష్ స్వాములను సాంప్రదాయ బద్దంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యతిరాజ భవనం పాలక మండలి సభ్యులు,భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటుగా వడ్లు తీసుకొని మిల్లింగ్ చేసే మిల్లులపై చర్యలు

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఒ సి. సమావేశ మందిరంలో వరి కొనుగోలు పై వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లా అధికారులు, మిల్లర్లు, ఐ.కే.పి, పి. ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్, వనపర్తి అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు.సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ వరి కొనుగోలు విషయంలో రాష్ట్రంలో ఎక్కడా లేని సమస్య నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వస్తుందని అన్నారు.దీనికి ప్రధాన కారణం వనపర్తి జిల్లాలో 184 రైస్ మిల్లులు ఉండగా సగానికి పైగా డిఫాల్ట్ అయి ధాన్యం తీసుకోవడంలో దూరంగా ఉండటం ఏంటని విస్మయం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో సైతం సగానికి పైగా మిల్లులు డిఫాల్ట్ అయ్యాయన్నారు.వనపర్తి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి అయితే మిల్లింగ్ చేయడానికి మిల్లులు లేకపోతే మిల్లింగ్ ఎవరు చేస్తారని ప్రశ్నించారు. తాత్కాలికంగా గోదాముల్లో నిల్వ చేసినప్పటికీ అంతిమంగా తిరిగి మిల్లులకు చేయాల్సిందేననిస్పష్టం చేశారు.ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోకుండా గట్టిగా ప్రైవేట్ వడ్లు తీసుకొని మిల్లింగ్ చేస్తున్న డిఫాల్ట్ మిల్లుల పై చర్యలు చాలా కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.డిఫాల్ట్ మిల్లర్లు పాత సి.యం.ఆర్. ను క్లియర్ చేసి ప్రభుత్వం నుండి వడ్లు తీసుకోడానికి ముందుకు రావాలని, సి.యం.ఆర్ క్లియర్ చేసిన వారికి తన వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.మిల్లర్ల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం నాణ్యమైన వడ్లు మిల్లుకు రాకపోవడం వల్ల క్వింటాలుకు 67 కిలోలు రావాల్సిన బియ్యం 62 కిలోలు మాత్రమే వస్తుందని, తద్వారా మిల్లరు నష్టపోతున్నారని ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తెచ్చారు.స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ ఎఫ్. ఎ .క్యూ ప్రకారంగా వడ్లు రావడంలేదని మిల్లర్లు చెప్పడం సరికాదని, కొనుగోలు కేంద్రాలకు ఆధునిక పాడి క్లీనర్లు, ఎండబెట్టే యంత్రాలు, సరిపడా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచి సరైన తేమ శాతం వచ్చాకే తూకం చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాకు మరికొన్ని పాడి క్లీనర్ లు, వాక్యూమ్ పాడి క్లీనర్ లు పంపించడం జరుగుతుందని, తడిచిన ధాన్యం సైతం యంత్రాల ద్వారా ఎండబెట్టి తాలు, చెత్త లేకుండా సరైన తేమతో కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందన్నారు.యంత్రాల ద్వారా వరి కోతలు చేసే సమయంలో 18 నుంచి 20 ఆర్పీఎం, గేర్ స్పాట్ బి1 లో ఉంచడం, బ్లోయర్ ఆన్ లో పెట్టుకొని వరి కోతలు చేసేవిధంగా చూడాలని, నిబంధనలు పాటించని హార్వెస్టర్ల పై కేసులు నమోదు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.సమీక్షలు పాల్గొన్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత 10 అవతారాల్లో ఏ రబీ లోనూ లేని విధంగా ఈసారి వనపర్తి జిల్లాలో అత్యధికంగా వరి పండిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేసి రూ. 571కోట్లు 39145 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.మొత్తం 415 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 253 కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు పూర్తి అయిందన్నారు. మరో 20 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉందని తెలియజేశారు. జిల్లాలో 184 మిల్లులకు గాను డిఫాల్ట్ మిల్లులు పోను కేవలం 77 మిల్లులకు మాత్రమే వడ్లు కేటాయించడం జరిగిందని అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ అమరేందర్, వనపర్తి సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం లు, జిల్లా అధికారులు, మిల్లర్లు, ఐ.కే.పి, పి. ఎ.సి.ఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో జూన్ 3 నుంచి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా మంగళవారం పానగల్ మండలంలోని బండపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చారని, భూ సమస్యలు ఏమున్నా నిర్ణిత ప్రొఫార్మలో పూరించి అధికారులకు ఇవ్వాలని, అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. సాదా బైనామ పై వివరిస్తూ 2020 సంవత్సరంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని ఇప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, మిగిలిన సాదా బైనామా దరఖాస్తుల విషయంలో కోర్టు నుండి సూచనలు వచ్చాక పరిశీలించడం జరుగుతుందన్నారుభూ సమస్యల పై దరఖాస్తు నింపడానికి ఇబ్బంది ఉన్న వారికి సహాయం చేసేందుకు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లను పెట్టడం జరిగిందని, వారి సహకారం పొందాలని సూచించారు.భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకొని భూ తగాదాలు, సమస్యలు పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలను సూచించారు.షెడ్యూలు ప్రకారం గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆర్డీఓ సుబ్రమణ్యం,తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఆర్.ఐ ఇతర సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మునిమోక్షం వెంకట్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 03 (నిజం చెపుతాం) సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిమోక్షం వెంకట్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని, హన్వాడ మండలం ఇబ్రహింబాద్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముని మోక్షం వెంకట్ రెడ్డి శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్ళి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, చెన్నయ్య, లింగం నాయక్ , సత్యా రెడ్డి, స్వరూప రెడ్డి, షబ్బీర్ హుస్సేన్, గంగిరెడ్డి, యాదిరెడ్డి, రఘు దాసరి, రఘుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఏడాది కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం

**-ప్రతిపక్షంగా వైకాపా విఫలం**

**- కాకినాడ టీడీపీ జిల్లా అధ్యక్షులు నవీన్..**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో(రామరాజు) జూన్ 3: -రాష్ట్రంలో ఎన్డీఏ నేతృత్వంలోని ఏర్పడిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచిందని కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ప్రతిపక్షంగా ఉన్న వైకాపా సరైన పాత్రను పోషించలేక రాష్ట్ర ప్రజల నుంచి చీత్కారంనకు గురైందని చెప్పారు. మంగళవారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో జ్యోతుల నవీన్ కుమార్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నాటికి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతుందని ఈ యాడాదిలో 3వేలు ఉన్న పింఛను 4వేలకు పెంచామని, అలాగే రోడ్ల గుంతలు మూసి ప్రజా రవాణాను మెరుగుపరచమన్నారు. 1634 పోస్టులకు డీఎస్సీ తీసుకునేందుకు సిద్ధమైందని, మత్స్యకారులకు 20 వేల రూపాయలు సహాయం, ప్రతినెలా ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు, రాజధాని పనులు పునః ప్రారంభం, అన్న క్యాంటీన్లను తెరిచి పేదవాడి ఆకలి నింపడం, రైతు పండించిన ధాన్యం కొని తక్షణమే నగదు చెల్లించామని చెప్పారు. ఇటువంటివి ప్రతిపక్ష వైసిపికి కనబడలేదన్నారు. ఆ పార్టీ అధినేత జగన్ ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి మద్యం నిషేధం హామీ ఇచ్చి 3500 కోట్లు అక్రమ సంపద చేశారన్నారు. అన్న క్యాంటీన్ మూయించి పేదలకు తిండిని దూరం చేశారన్నారు. 151 సీట్లు ఇచ్చిన దాన్ని వినియోగించుకోకుండా అక్రమాలు, అన్యాయాలు చేశారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశారన్నారు. ఎన్నో నకిలీ, డొల్ల కంపెనీలు పెట్టి రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. అతను ప్రతిపక్షపాత్రను సరిగ్గా పోషించలేక ప్రజలను మోసం చేస్తున్నారని చెప్పారు. ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమం చేసి చూపెట్టి రాబోయే కాలంలో రాష్ట్రానికి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులకు జ్యోతుల నవీన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కోర్పు సాయి తేజ, పెంకే శ్రీనివాస్ బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులన్నీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతోనే భర్తీ చేయాలి-ఎస్టీయు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)జూన్:03 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను కేటాయించడం జరిగిందని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులన్నీ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.మంగళవారం చిలకలూరిపేటపట్టణంలోని ఎస్టీయు ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలోవారు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయ పోస్టులన్నీ సెకండరీ ఉపాధ్యాయులతోనే ఖర్చు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ,సదరు పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ కు(డీఎస్సీ) కి కూడా కేటాయిస్తున్నారనే సమాచారం రావడం చాలా బాధాకరమన్నారు.అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలకు కేటాయించిన ప్రధానోపాధ్యాయుల పోస్టులను 100 శాతం సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని,అలా కాకుండా పాఠశాల సహాయకుల స్థాయిని తగ్గిస్తూ వారిని తాత్కాలిక ప్రాతిపదికన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నియమించడం అటు




విద్యావ్యవస్థకు ఇటు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తీసుకు వచ్చే విధంగా ఉందన్నారు.ఈ చర్యను ఉపాధ్యాయలోకం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, కావున ప్రభుత్వం మొండివైఖరి విడనాడి ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టేలోగా దీనిని సరిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.పాఠశాల సహాయకుల సేవలను కేవలం ఉన్నత పాఠశాలల్లోనే వినియోగించుకుని,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను డైరెక్టర్ రిక్రూట్మెంట్ ద్వారా కాకుండా పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలని ఆయన కోరారు.మిగిలిన పాఠశాల సహాయకులను తాత్కాలికంగా నియమించినప్పటికీ భవిష్యత్ లో వీరి స్థానంలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ కే ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 59 మున్సిపల్ పరిధిలోని పాఠశాలల్లో అప్గ్రేడ్ అయిన స్కూల్ అసిస్టెంట్, %ూఎవీ% పోస్టులను సెకండరీ గ్రేడ్ టీచర్ల కు పదోన్నతుల ద్వారానే భర్తీ చేయాలి అని ఎస్టియు డిమాండ్ చేస్తుందం తెలిపారు, గత 15 ఏళ్లుగా మున్సిపల్ పాఠశాలల్లో పదోన్నతులు అరకొరక ఇవ్వడం జరిగిందని ఈ ప్రభుత్వం అత్యధికంగా పోస్టులు సాంక్షన్ చేసినందు వల్ల 15 ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని ఉపాధ్యాయులందరికీ ఈ పదోన్నతుల్లో అవకాశం కల్పించాలని కోరారు, పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వడ్లను జయప్రకాష్ నాదండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బూల్ బాషా కార్యదర్శి దుర్గాప్రసాద్ ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ చిలకలూరిపేట మండల అధ్యక్షులు బొంత రవి ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి సీనియర్ నాయకులు చావల మల్లేశ్వరరావు జిల్లా మహిళా కన్వీనర్ ఎం శారదతదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆశీస్సులు అందరి పై మెండుగా ఉండాలి....తాండ్ర సాంబశివరావు



బాపట్ల( నిజం చెపుతాం)కర్లపాలెం మండలం పాతనందాయ పాలెం గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు, పాతనందాయ పాలెం గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర వెంట ఆ గ్రామ పెద్ద మరియు ఆక్వా పారిశ్రామికవేత్త అక్కల రమణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే. .కూటమి ప్రభుత్వం నిధులిచ్చింది

**- మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)జూన్:03- ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధుల విడుదల : ప్రత్తిపాటి వివిధరకాల పనులకు రూ.9.45కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు : ప్రత్తిపాటి. నియోజకవర్గ ప్రజల తరుపున ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు : ప్రత్తిపాటి. "చిలకలూరిపేట పట్టణంలోని ఏరియా వైద్యశాల (100 పడకల ఆసుపత్రి) అభివృద్ధికి సంబంధించిన నిధుల మంజూరు ఉత్తర్వులు వెలువడటం సంతోషంగా ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో రైతుల సమస్యలతో పాటు ఆసుపత్రి అభివృద్ధి ఆవశ్యకతను, రోగుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. ఆనాడే శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తాను అడిగిన ప్రశ్నలకు వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ స్పందించారు. ప్రాధాన్యతల ప్రకారం వీలైనంత త్వరగా నిధులు విడుదలయ్యేలా చూస్తామని మంత్రి చెప్పడం జరిగింది. ఆ క్రమంలో భాగంగా తాజాగా ప్రభుత్వం నుంచి రూ. 9.45కోట్లు విడుదలైనట్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఏరియా ఆసుపత్రిలోని సమస్యలు, రోగుల ఇబ్బందులపై గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. ప్రజలు, వైద్యసిబ్బంది ఎన్నిసార్లు సమస్యల గురించి చెప్పినా, గత పాలకులు పట్టించుకోలేదు. కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియచేశాను. చేపట్టాల్సిన పనుల వివరాలతో సమగ్ర నివేదిక తయారుచేసి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖాధికారులకు అందించడం జరిగింది. చేయబోతున్న అభివృద్ధి పనులు...ఆ నిధులతో ఆసుపత్రి కాంపౌండ్ వాల్ పాటు, ఆసుపత్రిలో అంతర్గత సీ.సీ.రోడ్ల నిర్మాణం చేపట్టబోతున్నాం. అలానే అంబులెన్స్ షెడ్, పార్కింగ్ షెడ్, బ్లడ్ బ్యాంక్ దోభీ ఘాట్ల నిర్మాణంతో పాటు. పాతభవనం మరమ్మతులు చేపట్టబోతున్నాం.అలానే వైద్యపరికరాలు, జనరేటర్, మోడర్న్ కిచెన్ ఏర్పాటు చేయనున్నాం. ఈ పనులన్నీ సకాలంలో పూర్తిచేసి, ఆసుపత్రి సిబ్బంది... రోగులకు అందుబాటులోకి తీసుకొస్తాం. ప్రజల ఇబ్బందులను గ్రహించి ఆసుపత్రి అభివృద్ధిపనులకు నిధులు మంజూరుచేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం" అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# సోడిశెట్టి మంజు భార్గవి తనపై జరిగిన మోసం, వంచనపై పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు

**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, హోంమంత్రి అనితలకు విజ్ఞప్తి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)జూన్:03చిలకలూరిపేట: పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, ఇర్లపాడు గ్రామానికి చెందిన సోడిశెట్టి మంజు భార్గవి తనపై జరిగిన మోసం, వంచనపై పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేశారు. ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ తనను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆరోపించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు విజ్ఞప్తి చేస్తూ ఒక వీడియోను కూడా విడుదల చేశారు.

**బాధితురాలి ఆవేదన...**

సోడిశెట్టి మంజు భార్గవి తన చదువు నిమిత్తం నానమ్మ గారి ఊరైన అద్దంకికి వెళ్లినప్పుడు విశ్వభారతి జూనియర్ ఇంటర్ కాలేజీ డైరెక్టర్, దూరపు బంధువు అయిన సోడిశెట్టి రామానాయుడు తనను ప్రేమ పేరుతో లోబరుచుకుని గర్భవతిని చేశాడని తెలిపారు. అధిక కట్నం, ఆస్తులకు ఆశపడి తనను మోసం చేసి వేరొకరిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాడని పేర్కొన్నారు. దీనిపై 2022 ఫిబ్రవరి 8న నరసరావుపేట దిశ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టగా, రామానాయుడు తల్లి సోడిశెట్టి వెంకటసుబ్బమ్మ, బంధువులు ధర్మవరపు దుర్గాప్రసాద్, మేకల నరేంద్ర (ఏఆర్ కానిస్టేబుల్) వచ్చి పెళ్లి చేస్తామని నమ్మబలికి తీసుకెళ్లారని వివరించారు.

**బలవంతపు వివాహం, బెదిరింపులు...**

బంధువులు కావడంతో వారి మాటలు నమ్మి తాను వెళ్లగా, తన అత్తగారు సోడిశెట్టి వెంకటసుబ్బమ్మ, ఇతర బంధువులు రామానాయుడు కంటే అతని తమ్ముడు సోడిశెట్టి కామేశ్వరరావును పెళ్లి చేసుకోవాలని, అతను ఏ లోటూ లేకుండా చూసుకుంటాడని చెప్పారని మంజు భార్గవి తెలిపారు. తాను అంగీకరించకపోయినా, బలవంతం చేసి బెదిరించి, రామానాయుడు సోదరుడు కామేశ్వరరావుతో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో గుడిలో వివాహం చేశారని పేర్కొన్నారు.పెళ్లయిన మూడు రోజుల తర్వాత అద్దంకికి వచ్చామని, ఆ తర్వాత 16 రోజుల పండుగకు వస్తానని చెప్పి తన భర్త వెళ్లిపోయాడని, అప్పటినుంచి రామానాయుడు అసభ్యకరమైన వాట్సాప్ మెసేజ్‌లు పెడుతూ, మానసికంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయం తన భర్తకు చెప్పగా, తన అన్న గురించి ఏమి చెప్పినా విననని, తనకు తగిన శాస్తి చేశామని ఫోన్ పెట్టేశాడని, అత్తయ్యకు చెబితే తనకు తెలియదని, ఏంచేసుకుంటావో చేసుకోమని బెదిరించిందని బాధితురాలు వాపోయారు.

**నిరాదరణ, తప్పుడు ప్రచారం...**

చేయగలిగింది ఏమీ లేక తన పుట్టిల్లు అయిన ఇర్లపాడు గ్రామం వచ్చి పెద్దలతో చెప్పగా, అత్తింటివారు "వాడు ఎక్కడున్నాడో తెలియదు, వెతుకుతున్నాం" అని 14 నెలలు కాలయాపన చేశారని మంజు భార్గవి తెలిపారు. 2023 ఏప్రిల్ 27న తన తల్లిదండ్రులు, తమ్ముళ్లతో కలిసి అత్తవారింటికి వెళ్లగా, అత్తయ్య బంధువులతో మాట్లాడి తన భర్త వచ్చే వరకు అక్కడే ఉంటానని చెప్పి, తన తల్లిని కూడా తనతో ఉండేలా చేసి తన తల్లిదండ్రులు వెళ్లారని వివరించారు. తెల్లవారేసరికి అత్తయ్య చెప్పా పెట్టకుండా ఇల్లు వదిలి వెళ్లారని, అప్పటినుంచి తాను, తన తల్లి అక్కడే ఉంటున్నామని పేర్కొన్నారు.

అయినా రామానాయుడు, ధర్మవరపు దుర్గాప్రసాద్, ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర అద్దంకి పట్టణంలో తన గురించి చెడుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. 2023లో తనపై, బంధువులపై ఫిర్యాదు చేసినట్లు ఇటీవల అద్దంకి పోలీసులు చెప్పేవరకు తమకు తెలియదని, పోలీసులు ఫోన్లు చేసి తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ మనుషులను వెంటబెట్టుకొని వచ్చి విడాకులు ఇచ్చి ఇల్లు ఖాళీ చేసి వెళ్లాలని, లేకపోతే తమను, తమ బంధువులను ఇబ్బంది పెడతామని, మేనమామ పిల్లలు విదేశాలకు వెళ్లకుండా కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు.

**ఫోన్ హ్యాకింగ్, హత్యాయత్నం...**

తాను ఏమి తప్పు చేశామని జైలుకెళ్లాలని ప్రశ్నించిన మంజు భార్గవి, తన అత్తగారింటికి వెళ్లినప్పటినుంచి ధర్మవరపు దుర్గాప్రసాద్, మేకల నరేంద్ర, తన భర్త కామేశ్వరరావు, రామానాయుడు కలిసి తన ఫోన్‌ను హ్యాక్ చేసి, తనకు సంబంధం లేకుండా తన ఫోన్ నుంచి మెసేజ్‌లు, ఫోన్ కాల్స్





వెళ్లేటట్టు చేసి తనను చెడ్డదానిగా చిత్రీకరించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. పలుమార్లు రామానాయుడు, తన అత్తయ్య ప్రోద్బలంతో ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ తనపై హత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు.

**న్యాయం కోసం పోరాటం...**

రామానాయుడు, ఏఆర్ కానిస్టేబుల్ మేకల నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ ల వల్ల తనకు ప్రాణహాని ఉందని, తనపై, తన కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టిస్తూ ఇబ్బంది పెడుతున్నారని మంజు భార్గవి ఆవేదన వ్యక్తం చేశారు. గోవింద అంబిక జూనియర్ కాలేజీ డైరెక్టర్‌గా పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి రామానాయుడు, సమాజ రక్షణ విభాగంలో ఉద్యోగం చేస్తున్న నరేంద్ర, ధర్మవరపు దుర్గాప్రసాద్ లు ముగ్గురూ కలిసి ఆడపిల్లలకు చేస్తున్న అన్యాయాలు నలుగురికీ తెలియాలని, తన జీవితం నాశనమైనట్లుగా మరే ఆడపిల్లలకు అన్యాయం జరగకుండా తనకు న్యాయం చేయాలని గౌరవ పల్నాడు జిల్లా ఎస్పీకి స్పందనలో ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తానని, మీడియా సహకరించాలని కోరారు.తనలా ఏ ఆడపిల్లలకు అన్యాయం జరగకుండా ఉండాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్, హోంమంత్రి అనితలకు విజ్ఞప్తి చేస్తూ వీడియో విడుదల చేస్తున్నానని, దయచేసి మీడియా వారందరూ సహకరించి ఈ వీడియో వారికి చేరేవరకు షేర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రమాదంలో చనిపోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుని కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు అందజేత



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) జూన్:03నాదెండ్ల మండలం, గణపవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశ్రీలక సభ్యుడు గజ్జ. శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. అతడు జనసేన పార్టీ క్రియా శిలక సభ్యత్వం ఉండటం వలన పార్టీ నుండి ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు సోమవారం మంగళగిరిలోని ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ వేదికగా ఎమ్మెల్సీ కె .నాగబాబు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ కుటుంబ సభ్యులు జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ ని కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగ రాజా రమేష్ మాట్లాడుతూ దేశంలోనే రాజకీయ పార్టీల కార్యకర్తల బాగోగులు గురించి ఆలోచించే పార్టీ జనసేన అని అన్నారు. చనిపోయిన శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు పార్టీ తరపున పూర్తిగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్ తేజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్. సుభాని, పఠాన్ ఖాదర్ బాషా, పాపన హనుమంతరావు, శరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహాలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు అధికారులు, బ్యాంకర్లు చొరవ చూపాలి




**-ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య సాధనకు నూరు శాతం కృషి చేయాలి.**

కాకినాడ, జూన్ 3 (నిజం ప్రతినిధి):పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహాలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు అధికారులు, బ్యాంకర్లు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ బ్యాంకర్లను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో పీఎం సూర్య ఘర్ పథకం కింద లబ్ధి గృహాలపై సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు, రిజిస్ట్రేషన్ పురోగతి, డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి రుణాలు మంజూరు, దరఖాస్తు పరిశీలనకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఏపీఈపీడీసీఎల్, డీఆర్డీఏ, లీడ్ బ్యాంక్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. పీఎం సూర్య ఘర్ పథకం పురోగతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నందున జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులందరికి సకాలంలో సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసేలా బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టరు బ్యాంకర్లకు స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య సాధనకు నూరు శాతం కృషి చేయాలని ఆయన తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానల్ ఏర్పాటుకు బ్యాంకర్ల ద్వారా రుణం మంజూరు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారించడం జరుగుతుందన్నారు. ఇందకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వారం వారం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రక్రియ సజావుగా సాగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై లబ్ధిదారులకు



విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మండలం/ పట్టణాల వారిగా సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్ ఇన్స్టాల్ చేసే వేండర్స్ ను డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది సమన్వయం చేసుకొని ఆయా గ్రామ, పట్టణాల్లో లబ్ధిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, డీఆర్డీఏ పీడి జీ శ్రీనివాసు రావు, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్, వివిధ శాఖల బ్యాంకర్లు, మండలాల ఏపీవోలు, ఆర్పీలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన..

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం
- మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు
- నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ
- ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం





ఎర్రుపాలెం. జూన్ 3, నిజం చెపుతాం:దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. లిడిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు. దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు. భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు. భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు. భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్, డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు. భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని, నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామన్నారు. అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు. లిసీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్, డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని, దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు. లిమనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ, విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు. ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. లిసర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు. భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని, భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని, నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన సందర్భంగా మెగారక్తదాన శిబిరం,

- శిబిరాన్ని ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాలేరు జై నవీన్,
- ధన్యవాదాలు తెలియజేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అన్న బాలకృష్ణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 3 (నిజం చెపుతాం )మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హబ్సిగూడ డివిజన్ వెంకటరెడ్డి నగర్ బస్ స్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన మేగా రక్తదాన శిబిరంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్లమెంట్ ఇన్చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొన్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అన్న బాలకృష్ణ ఆయన అనుచరులు, మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు కాలేరు జై నవీన్ కు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారందరికీ టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు

## ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 3 (నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గం, హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ బస్టాండ్ వద్ద మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకల ను పురస్కరించుకొని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో బానసంచ కాల్చి కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎర్రోళ్ల శ్రీనివాస్ మాజీ చైర్మన్ టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి దేవేందర్ రెడ్డి మాజీ చైర్మన్ లేబర్ వెల్ఫేర్ బోర్డ్, గోలి శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ తెలంగాణ ఫుడ్ కమిషన్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ మాజీ చైర్మన్ తెలంగాణ షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ బి.వి చారి, గంధం నాగేశ్వరరావు, పిట్టల నాగరాజు, సోమిరెడ్డి, షేక్ అబ్బు బాబా, యాదమ్మ, నరేందర్ రాజు, రాజ్యలక్ష్మి, దినేష్, ఖదీర్, పాశు బాయ్, హరీష్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి.



తుర్కపల్లి, జూన్ 03(నిజం చెపుతాం) :ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో జూన్ 6వ తేదీన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటు పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం జూన్ 6వ తేదీన ముఖ్యమంత్రి సుమారు 1500 కోట్ల తో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా వెనుకబడిందని, యాదగిరిగుట్ట అభివృద్ధి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,పొన్నం ప్రభాకర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ అన్ని రంగాల్లో అన్యాయం జరిగిందని మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని సోనియా గాంధీ అప్పగిస్తే గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. గంధమల్ల 1.4 టీఎంసీల కోసం సుమారు 700 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి, మండలంలో ఎస్సీ,ఎస్టీలు అధికంగా ఉన్నారని అందుకోసం 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవననికి, యాదగిరిగుట్టలో 25 కోట్లతో వేద పాఠశాల, కొత్తగా ఏర్పడిన మోటకొండూరు మండలంలో మూడు ప్రభుత్వ భవనాలకు 15 కోట్లతో, కొలనుపాక కాల్వపల్లి బ్రిడ్జిల నిర్మాణానికి 15 కోట్లతో, యాదగిరిగుట్ట ప్రాంతంలో 20 ఎకరాల్లో 170 కోట్లతో మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు, 10 కోట్లతో గోదాముల నిర్మాణానికి సుమారు 1500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్చిస్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసారపు యాదగిరి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకెన్ వెంకటేష్,, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.